

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శుక్రవారం 07-11-2025 పేజీలు: 19


# పద్మనాభంలో భూబకాసురులు!

- కృష్ణాపురంలో దర్జాగా భూకబ్జాలు
- సర్వేనెంబర్- 1లో ప్రభుత్వ భూములు మాయం
- సుమారు 10 కోట్ల రూపాయలు విలువచేసే 4 ఎకరాల భూమి ఆక్రమణ!
- కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ కింద స్థాయి అధికారులు
- తహశీల్దార్ ఎప్పటికప్పుడు హెచ్చరించినా భయపడని కేటుగాళ్లు



- కోట్ల విలువ చేసే భూమిని హంపట్ చేస్తున్న భూ రాబందులు
- కూటమి ప్రభుత్వం లో పెరిగిన కబ్జాల జోరు

2వ పేజీలో

## పదికోట్లు పెట్టుబడులే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు



- దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ కార్యక్రమంగా రూపకల్పన
- పర్యావరణహితంగా సదస్సుకు ఏర్పాట్లు

**విశాఖపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా విశాఖలోని సిఐఐ పార్ట్నర్షిప్ సెమిట్ నిర్వహించనున్నట్టు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. జీవీఎంసీ సమావేశ మందిరంలో గురువారం మేయర్ శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశాఖలో ఈనెల 14,15వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ కు ప్రపంచ దేశాల నుంచి 3000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. (తరువాయి 3వ పేజీలో)

# పోలీసు డ్రోన్‌తో జరభద్రం...!

- నిఘా పెట్టి నగరాన్ని చుట్టేస్తున్న డ్రోన్..
- నింగి నుండి సంఘ విద్రోహక శక్తుల పై ఫోకస్
- పరుగులు పెట్టిన ఇక పోలీసులు వదలరు
- గంజాయి,మందు బాబులు, పేకాట రాయుళ్లకు చుక్కలు చూపిస్తున్న డ్రోన్లు
- డ్రోన్లతో ముందస్తు అప్రమత్తత గా ఉండవాల్సిందే


2 లో





సీపీ శంఖబ్రత బాగ్చి ముందస్తు వ్యూహం సెక్సాస్

# కేజీహెచ్ లో మహా నిర్లక్ష్యం..!

- పెద్ద ఆస్పత్రిలో లో మధ్యాహ్నం నుంచి నిలిచిన విద్యుత్ సరఫరా
- కీలక విభాగాలకు విద్యుత్తు కట్
- టర్చ్ లైట్లు తో రోగుల కు చికిత్స
- స్త్రీలు,చిన్న పిల్లల వార్డుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు



3 లో



# సబ్ రిజిస్టర్ల అవినీతి పై కొనసాగుతున్న సోదాలు

- విశాఖలో రెండో రోజు రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై యదేచ్ఛగా తనిఖీలు
- మధురవాడ కార్యాలయం పై అనేక ఆరోపణలు
- 60 పైగా రిజిస్ట్రేషన్‌డాక్యుమెంట్లు, ప్రభుత్వం భూములు పై రిజిస్ట్రేషన్లు
- సబ్ రిజిస్టర్ పనితీరు పై అవ్వకైనా ఏసీబీ అధికారులు

2 లో



# పోలీసు డ్రోన్ తో జరబద్రం..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



నేరాల కట్టడికి పోలీసు శాఖ నడుం బిగించింది. ఇందుకు అత్యాధునిక సాంకేతికత సాయం తీసుకుంటోంది. ఈ క్రమంలో చెప్పుకోవాల్సింది.. డ్రోన్ విస్తృత వినియోగం. ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరణ నుంచి బహిరంగంగా మద్యపానం సేవించడం, పేకాట, అనుమానాస్పద కార్యకలాపాలు వంటి నేరాల కట్టడికి, శాంతి భద్రతల నిర్వహణకు పోలీసులు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇప్పటికే విశాఖలో పలు ప్రాంతాల్లో డ్రోన్ తన విధులు నిర్వహిస్తుంది. ట్రాఫిక్ పర్యవేక్షణకు డ్రోన్లను వినియోగంలోకి తెచ్చారు. ట్రాకింగ్‌తోపాటు అధునాతన నావిగేషన్ వంటి టెక్నాలజీతో కూడిన ఈ వ్యవస్థ.. మంచి ఫలితాలను అందిస్తోంది. నగరంలో ఏ సెంటర్లో ట్రాఫిక్ జామ్ అయినా వెంటనే ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలోని డ్రోన్లు గాల్లోకి లేస్తాయి. ఆ ప్రాంతానికి చేరుకుని ఏదైనా వాహనం బ్రేక్ ఫెయిలైందా.? లేదా యాక్సిడెంట్ జరిగిందా? వానకు చెట్టు కూలి రోడ్డుపై పడిందా? అనేది గుర్తించి.. ఆ దృశ్యాలను సిటీ పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్‌కు పంపుతుంది. తక్షణమే ట్రాఫిక్ పోలీసుల్ని రంగంలోకి దించి వాహనాలను దారి మళ్లించి మార్గం చూపిస్తారు. దీంతోపాటు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిని ప్రతి రోజూ పదుల సంఖ్యలో గుర్తించి చలానాలు రాస్తున్నారు. పదేపదే ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయించేలా ఆర్టీవోకు సిఫారసు చేస్తున్నారు.

### పరుగులు పెట్టినా.. వదలదు!..

నేరం జరిగాక పోలీసులు వచ్చి చట్టపరమైన చర్యలు తీసుకోవడం కన్నా ముందస్తు అప్రమత్తతతో నేరాల్ని నివారించడంలో డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఊరి చివర పాడుబడ్డ భవనాలు, పండ్ల తోటల్లో చేరి ఎవరైనా గంజాయి సేవిస్తున్నా, పేకాట ఆడుతున్నా.. ఇతర అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నా.. సమాచారం అందిన నిమిషాల్లోనే డ్రోన్లు ఆ ప్రాంతాలకు చేరుకుంటాయి. వాటిని చూసి పరుగులు పెట్టినా వారి ముఖాల్ని డ్రోన్లు గుర్తిస్తాయి. మాస్కులు, ముసుగులు వేసుకుని కొందరు అతి తెలివితో పరుగులు పెట్టినా జేబులో ఉన్న మొబైల్ నెంబర్‌ను ట్రాక్ చేసి పట్టేస్తున్నారు.

### తాగుబోతుల వీరంగంపై నిఘా..

కొందరు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ.. అటువైపు వెళ్లే వారికి అసౌకర్యం కలిగిస్తుంటారు. ఇలాంటి వారికి చెక్ పెట్టడంలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గత 3 నెలల్లోనే విజయవాడ, విశాఖపట్నంలో ఏకంగా 2,151 కేసులు దీనిపై నమోదవడం డ్రోన్ల పనితీరు ఫలితాలకు నిదర్శనం. పబ్లిక్ న్యూసెన్స్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్ వినియోగం, ఇతరత్రా నేరాలకు సంబంధించి కూడా కేసులు నమోదయ్యాయి.

### గతంలో లాఠీ.. ఇప్పుడు డేటా.. ఇకపై ఏఐ.

**: సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి**

పోలీసింగ్‌లో ప్రధానంగా వినిపించే మాట లాఠీ. అయితే ఇప్పుడు డేటా ప్రధాన పాత్ర పోషిస్తోందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. డ్రోన్లు అందించే దృశ్యాల నుంచి సీసీ కెమెరా ఫుటేజీ ద్వారా నేరస్తులు, సంఘ విద్రోహ శక్తులను గుర్తించడం తేలికవుతోందని చెప్పారు.రానున్న కాలంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెంచుతామని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఖాకీ యూనిఫామ్ తో పోలీసు డ్రోన్ నిఘా ఉంటుందని తెలిపారు.నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో ఆకాశంలో ఇక చక్కర్లు కొడతాయని పేర్కొన్నారు.మందుబాబులకు,దూమపానం ప్రియుల ఇక తప్పించుకోలేరని అన్నారు.ఇప్పటికే అనేకమంది కి డ్రోన్ సహాయంతో జైలుకు పంపించడం జరిగిందన్నారు. నేరుగా సిపి ఆఫీసు లో డ్రోన్ కామెండ్ కంట్రోల్ పర్యవేక్షణ ఉంటుందన్నారు.పోలీసులు సకాలంలో వెళ్లలేని ప్రాంతాల్లోకి ఆకాశంలో నుండి దూసుకుపోయి మందుబాబులు కు చుక్కలు చూపిస్తుందన్నారు.మందు..కొట్టిన..చిందులు వేసిన గెద్ద లా వాలిపోయి పోలీసులకు ఈ డ్రోన్లు సమాచారం అందజేస్తాయని చెప్పారు. ఇటీవల కాలంలో పోలీసు డ్రోన్ సహాయం తో భారీ బందోబస్తులు,ట్రాఫిక్ నియంత్రణ.. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో నిఘా.. వినాయకడు,దుర్గ దేవి అనుపు లో పోలీసు డ్రోన్ గట్టి విధులు నిర్వహించిందన్నారు.

# సబ్ రిజిస్ట్రర్ల అవినీతి పై కొనసాగుతున్న సోదాలు

- గతంలో కూడా ఇక్కడ అనేకసార్లు ఏసీబీ దాడులు
- నియమా నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు
- తనిఖీలలో విస్తు పోయే నిజాలు
- సబ్ రిజిస్టర్ అవినీతిపై దృష్టి సారించిన ఏసీబీ

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో రెండో రోజు కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. గురువారం విశాఖలో మూడు చోట్ల పెద గంట్యాడ, టర్నర్ చౌల్ట్రీ, మధురవాడ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు పలు రికార్డులను సీజ్ చేసినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా మధురవాడ కార్యాలయం పై వచ్చిన అవినీతి ఆరోపణ నేపథ్యంలో అక్కడ పూర్తిస్థాయిలో సోదాలు చేపట్టారు.

మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ శాఖ లో 60 కి పైగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నట్లు గుర్తించారు.కొన్ని ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై ఏళ్ల తరబడి పిర్యాదులు వస్తున్నాయి.ఇక్కడ ఎక్కువగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారాలు జరుగుతున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు సమాచారం.ఇక్కడ ఏ రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరించిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ,అక్రమాలకు పాల్పడుతూ ,అడ్డుగోలుగా పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెడుతున్నారనే ఆరోపణలు వచ్చి పడుతున్నాయి.మధ్యవర్తుల ద్వారా లంచాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు.

ఇక్కడకు ఏ పని మీద వచ్చిన సరే కచ్చితంగా ఆ పనికి ఫలానా మొత్తం అంటూ అడ్డంగా ధోచేయడం జరుగుతుంది.ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే ఏదేదో కొర్రీలు పెడుతూ వారి పనులు చేయకుండా తాత్సారం చేస్తూ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పించుకుంటున్నారు.ఈ బాధలు పడలేక కొందరు ముడుపులు చెల్లించుకుని తమ పనులు చేయించుకుంటున్నారు.ప్రత్యేకించి ఇక్కడ రిజిస్ట్రార్ పైనే అనేక ఆరోపణలు ఉన్నాయి.దీంతో ఏసీబీ అధికారులు రిజిస్ట్రార్ పైనే దృష్టి సారించారు.

# పద్మనాభం మండలంలో భూబకాసురులు..!

**పద్మనాభం, నవంబర్ 06, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఖాళీ భూముల కనిపిస్తే చాలు కబ్జాదారులు వాటి మీద కన్నేసి రాత్రికి రాత్రే అక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు.ఇటీవల భూమి ధరలు విపరీతంగా పెరగడంతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా మరింత పుంజుకుంది.స్థానిక నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొందరు భూ కబ్జాదారులు కలిసి ప్రభుత్వ భూములకు ఎసరు పెడుతున్నారు.పద్మనాభం మండలం, కృష్ణాపురం సర్వే నంబరు - 1 లో ఉన్న భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.ఇప్పటికే చాలామంది ఈ భూములపై తప్పుడు పత్రాలు సృష్టించి వేరే వాళ్లకు అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతుంది.ఈ భూములకు సంబంధించి పూర్తి వివరాలు తెలియని కొందరు అమాయకులు ఈ కేటుగాళ్ల చేతుల్లో మోసపోతున్నారు. నిజం తెలుసుకుని లబోదిబోమంటున్నారు. అయితే ఈ భూ కబ్జాదారులకు రెవెన్యూ సిబ్బంది కూడా సహకరిస్తూ ఉండటం వల్ల ఈ వ్యవహారం యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు బోగట్ట. ఈ ప్రాంతంలో ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలం ఉంది, ఎంత ఉంది, దాని విలువ ఎంత అనే వివరాలను రెవెన్యూ సిబ్బంది భూ కబ్జాదారులకు తెలియజేస్తూ వారిచ్చే ముడుపులు తీసుకుంటున్నారు.అధికారుల నుంచి సేకరించిన ప్రభుత్వ భూముల సమాచారంతో ఆ భూవులను కబ్జా చేసేందుకు సిద్ధపడుతున్నారు.సుమారు కోటి రూపాయల విలువ చేసే నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయినట్లు సమాచారం.ఇదంతా అధికారులకు తెలిసిన తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు అంటూ స్థానికుల ఆరోపిస్తున్నారు.అయితే తాసిల్దార్ కబ్జాదారులకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన ఎవరూ భయపడకుండా తమ పని తాము చేసుకుంటూ వెళ్ళిపోతున్నారు.కింద స్థాయి సిబ్బంది సహకారంతో ప్రభుత్వ ఖాళీ భూములకు పెసర పెడుతున్నారు.

### సర్వే నెంబర్ -1 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి..

పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో ఉన్న సర్వే నెంబర్ 1 లో ఉన్న ప్రభుత్వ భూమిని భూ బకాసురులు ఆక్రమించుకొని కోట్ల రూపాయల్లో ఆదాయం చేసుకుంటున్నారు. కృష్ణాపురం పంచాయతీలో సర్వేనెంబర్ ఒకటలో సుమారు 350 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండటం చేత ఈ భూ బకాసురులు ఈ భూమిని ఆక్రమించుకుంటున్నారు. ఈ భూమి వెబ్ ల్యాండ్ లో కనిపించకపోవడం చేత, ఈ ప్రభుత్వ భూమిని ఆక్రమించటం ఆక్రమణదారులకు సులువైన పని అయ్యింది.

### కోట్ల విలువ చేసే భూమిని తినేస్తున్న కేటుగాళ్లు!!

కృష్ణాపురంలో ఆక్రమిస్తున్న ఈ ప్రభుత్వ భూమిని తప్పుడు సర్వే నెంబర్లు వేసి, రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్ల రూపాయలకు వెచ్చించటం జరుగుతుంది. అంతేకాకుండా ఈ ప్రభుత్వ భూములకు తప్పుడు పత్రాలను సృష్టించి, అమాయకులను చూసి వాళ్లకు అంటగట్టేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అందరూ కూడా భూమిపై పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తున్న తరుణంలో, దానిని ఆసరాగా తీసుకుని ఈ కేటుగాళ్లు తప్పుడు పత్రాలు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమిని క్యాష్ చేసుకుంటున్నారు. అంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టి ఈ ప్రభుత్వ భూమిని కొనుగోలు చేస్తున్న కొంతమంది అమాయకులు ఈ కేటుగాళ్ల చేతిలో మోసపోయిన సందర్భాలు కూడా చాలా ఎక్కువగానే ఉన్నట్లు చర్చించుకుంటున్నారు.

### సుమారు కోటి రూపాయలు విలువ చేసే 4 ఎకరాల భూమి ఆక్రమణ!!

కృష్ణాపురంలో ఉన్న ప్రభుత్వ భూమి మండల కేంద్రానికి అతి చేరువులో ఉండటం చేత ఆక్రమణదారులు కళ్ళు ఈ ప్రభుత్వ భూమిపై పడడానికి ముఖ్య కారణమని తెలుస్తుంది. ముఖ్యంగా మండల కేంద్రానికి అతి సమీపంలో సర్వే నెంబర్? 1 కృష్ణాపురం పంచాయతీలో ఉన్న సుమారు కోటి రూపాయలు విలువ చేసే 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన ఘటన వెలుగులోనికి వచ్చింది. సుమారు పది సంవత్సరాల క్రితం సర్వే నెంబరు -1 లో ఉన్న ఈ నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకొని ఉన్న కొంత భూమిని వెచ్చించి, మిగిలిన 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు చర్చించుకుంటున్నారు.

### కొమ్ము కాస్తున్న రెవెన్యూ అధికారులు..

ఇటువంటి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న కేటుగాళ్లకు రెవెన్యూ అధికారులు కొమ్ము కాస్తుండటం చూసి అందరూ ఆశ్చర్యానికి గురి అయ్యే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన రెవెన్యూ అధికారులే ప్రభుత్వ భూమిని మింగేస్తున్న ఇటువంటి భూ బకాసురులకు కొమ్ము కాయటం చర్చనీయాంశంగా మారింది. కాసులకు కక్కుర్తి పడి కొంతమంది రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఇటువంటి కేటుగాళ్లకు సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. మరి కొంతమంది రెవెన్యూ అధికారులైతే ఆక్రమిస్తున్న ఈ ప్రభుత్వ భూములలో వాటాలు తీసుకొని మరి చూసి చూడనట్లు వదిలేస్తున్న పరిణామాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.

### తహసశీల్దార్ వివరణ..

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఈ కేటుగాళ్లకు గతంలో పనిచేసిన కొంతమంది తహశీల్దార్ లు సహకరించినప్పటికీ, వాళ్లకు భిన్నంగా ప్రస్తుత తహశీల్దార్ కాకర ఆనందరావు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న కేటుగాళ్లపై ఉక్కుపాదం మోపడం జరిగింది. సుమారు 10 సంవత్సరాల నుండి ఆక్రమణకు గురైన కోటి రూపాయలు విలువచేసే, కృష్ణాపురం సర్వే నెంబర్ 1 లో ఉన్న 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ విషయంలో వివరణ కోరగా తాను పద్మనాభం మండలంలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు మొదలుకొని మండలంలో ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే ఉపేక్షించేది లేదని తహశీల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఏ స్థాయి వ్యక్తులనైనా విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఇటువంటి కేటుగాళ్లకు సహకరించిన రెవెన్యూ అధికారులను ఉపేక్షించేది లేదని తెలిపారు. మరి ముఖ్యంగా పద్మనాభం మండలంలో ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే నేరుగా తనకే ఫిర్యాదు చేయమని మండలంలో ఉన్న ప్రజలను ఆయన కోరారు.

# పదికోట్లు పెట్టుబడులే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమిట్ ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ ఎంతగానో శ్రమిస్తుందని చెప్పారు. దేశంలోని మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ జీరో వేస్ట్ ఈవెంట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగం లేకుండా చెత్తను వెనువెంటనే రీసైక్లింగ్ ఇండస్ట్రీకి తరలించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడ కూడా ఫ్లెక్సీ అనేది వాడకుండా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. ఈ ఈవెంట్లో వాటర్ బాటిల్స్ కూడా మట్టితో తయారు చేసిన వాడబోతున్నామని, రాగి పిండితో తయారుచేసిన టీ కప్పులను ఉపయోగిస్తామని చెప్పారు. స్వచ్ఛతలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా ప్రజల్లో ఎంతగానో అవగాహన కలిగిందని ప్రశంసించారు.

**-విశాఖ వేదికగా వేదికగా వైసిపి అరాచకాలు పట్టాభి**

ఒక వైపు విశాఖలో పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొస్తుంటే మరోవైపు విశాఖ వేదిక వైసిపి అరాచకాలు ఆగడం లేదంటూ పట్టాభిరామ్ ఫైర్ అయ్యారు. వైసిపి యువజన నాయకుడు కొండారెడ్డి డ్రగ్స్ తో పట్టుబడితే ఆయనపై వైసీపీ అధిష్టానం చర్యలు తీసుకుపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కొండారెడ్డి డ్రగ్స్ వ్యవహారంపై కోడి గుడ్డు మంత్రి అమర్నాథ్ గాని, జగన్మోహన్ రెడ్డి గాని ఇంతవరకు ఎందుకు స్పందించలేదో ప్రజలకు చెప్పాలన్నారు. గూగుల్ వంటి సంస్థలను విశాఖ తీసుకొస్తుంటే యువతకు డ్రగ్స్ అలవాటు చేసి రప్పా రప్పా రాజకీయాలు చేస్తామంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వైసిపి హయంలో ఏ రాష్ట్రంలో గంజాయి పట్టుబడిన , వాటి మూలాలు మన రాష్ట్రం తో ముడిపడి ఉండేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి వంటి డ్రగ్స్ పూర్తిగా అరికట్టడానికి పటిష్టమైన వ్యవస్థతో పని చేస్తుందని వివరించారు. అలాగే గత వైసిపి పాలన విధ్వంసంతో అనేక కంపెనీలు రాష్ట్రం నుంచి తరలిపోయే అన్నారు. నారా లోకేష్ చొరవతో అనేక కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని తెలిపారు.

# కేజీహెచ్ లో మహా నిర్లక్ష్యం..!

● **కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యం తో రోగులు అవస్థలు**

**(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)**

ఉత్తరాంధ్ర పెద్ద ఆస్పత్రి కింగ్ జార్జ్ ఆస్పత్రిలో మహా నిర్లక్ష్యం మరోసారి తేటతెల్లమైంది.రోగం తో వచ్చిన రోగుల కు అధికారులే యమదూతల మారారు.గురువారం మధ్యాహ్నం నుండి కేజీహెచ్ లో విద్యుత్ అంతరాయం కలగడం తో రోగులు నరకయాతన పడ్డారు.సుమారు 1 గంటల కు పై ఆస్పత్రిలో విద్యుత్ రాకపోవడంతో చివరకి రోగుల కు టార్చ్ లైట్ ల సహాయం తో అరకొర వైద్య సేవలు అందించారు. వీరితో పాటు కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాత్రి గడిచిన విద్యుత్ రాకపోవడంతో రోగులు రోడ్డు న పడే పరిస్థితి ఏర్పడింది.రోగుల కు మందు ఇవ్వటానికి చీకట్లో చాలా అవస్థలు ఎదుర్కొన్నారు. కొవ్వొత్తులు పెట్టుకొని సెల్ ఫోను వెలుగులో రోగులకు మందులు అందించారు. మరోవైపు ఫ్యాన్లు తిరగకపోవడంతో దోమలు తో కూడా ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం ట్రాన్స్ఫారం వద్ద శబ్దం వచ్చి విద్యుత్తు పోయిందని అప్పటినుండి రాలేదని కొంతమంది రోగులు చెబుతున్నారు. కీలక విభాగాల్లో కూడా విద్యుత్తుకు అంతరాయం రావడంతో అక్కడ వారు కూడా ఇబ్బందులు పడ్డారు. చిన్నపిల్లల వార్డులో కూడా విద్యుత్ లేకపోవడంతో కొంతమంది పిల్లలకు హీటర్ల పెట్టడం సాధ్యం కాలేదు. స్త్రీలు , పిల్లలు కూడా భయాందోళనకు గురయ్యారు. ఇంతవరకు అధికారులు స్పందించకపోవడంతో రోగులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. రాత్రి 9:00 సమయంలో విద్యుత్ సిబ్బంది. పరిశీలించగా విద్యుత్ వైర్లు తెగిపోయినట్టు గుర్తించారు. అనంతరం విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. దీంతో రాత్రి 12 లోపు విద్యుత్తు సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పెద్ద ఆస్పత్రి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి ప్రాణాలకు రక్షణగా నిలవాలని కోరుతున్నారు.

# క్రమశిక్షణ తో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు..!

**- గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**: పెందుర్తి సీఐ సీఐ సతీష్ కుమార్**



**పెందుర్తి, నవంబర్ 06, మేజర్న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్కుమార్ పెందుర్తి మేఘాద్రిగెడ్డ డా. బి.ఆర్. అంబేద్కర్ గృహకుల పాఠశాలలో విద్యార్థినిలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. జ్ఞానం మాత్రమే జీవితాన్ని మారుస్తుందన్న సందేశాన్ని విద్యార్థినిలకు తెలియజేశారు.అదేవిధంగా విద్యార్థులతో చర్చిస్తూ స్త్రీలపై జరిగే ఈవ్టీజింగ్, వేధింపులు, దౌర్జన్యాలు, లైంగిక నేరాలు వంటి వాటి గురించి వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలు తెలుసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు ఎదురైతే తక్షణమే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు , పోలీసులకు తెలియజేయాల్సిన బాధ్యత గురించి స్పష్టంగా వివరించారు.ఇన్స్పెక్టర్ విద్యార్థినిలకు భరోసా ఇస్తూ మీరు ఇచ్చే సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది అని చెప్పారు. పోలీసు విభాగం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని స్నేహ పరమైన పోలీసింగ్ చేస్తామని చట్టపరమైన చర్యలు తీసుకుని మీకు న్యాయం చేయడమే మా బాధ్యత" అని భరోసా కలిగించారు. ఇంకా, ప్రస్తుత కాలంలో విస్తృతంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగాలు పై ఉదాహరణలతో అవగాహన కల్పిస్తూ, పర్సనల్ ఇన్ఫర్మేషన్ పంచుకోవద్దని,అపరిచితుల లింకులను క్లిక్ చేయకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఈ విషయంలో సైబర్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.విద్యార్థినిలు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఇన్స్పెక్టర్ స్వయంగా వచ్చి మా సమస్యలు తెలుసుకుని, మా భవిష్యత్తుకు ఉపయోగపడే సూచనలు చేసినందుకు ఎంతో ప్రోత్సాహం కలిగింది" అని అన్నారు.పాఠశాల సిబ్బంది కూడా,పోలీసు అధికారులు సమయాన్ని కేటాయించి, విద్యార్థులతో మాట్లాడి, వారికి చట్టం, భద్రత మరియు జీవన విలువలపై అవగాహన కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల బాధితులకు సీపీ చేయూత..!

➤ **90 మంది బాధితులకు మొత్తం రూ.72,00,000/- లక్షల పరిహారం అందజేసిన సీపీ..** ➤ **సీపీ పనితీరు పై ప్రజలు హర్షం**




**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసులో గాయపడిన ఇద్దరు వ్యక్తులకు రూ.50,000/- లు చొప్పున 1,00000/- లక్ష రూపాయలు పరిహారం అందజేశారు .విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగుతున్నది. ఈ సహాయక కేంద్రం తీసు కున్న చర్యల ఫలితంగా,హిట్ అండ్ రన్ కేసులో గాయపడిన విశాఖ సిటీ, సీతమ్మధార కు చెందిన కనపర్తి వీరేంద్ర తండ్రి వరప్రసాదరావు, మర్రిపాలెం గ్రీన్ గార్డెన్, కు చెందిన జాగు సత్యనారాయణ తండ్రి నాగరాజు అను వారికి ఒక్కొక్కరికి, 50 వేల రూపాయలు, చొప్పున మొత్తము లక్ష రూపాయలు వారి యొక్క బ్యాంకు ఖాతాల కు నేరుగా జమ చేశారు. ఇంతవరకు 90 మంది బాధితులకు మొత్తం రూ.72,00,000/- లక్షల పరిహారం అందజేయడం జరిగినట్లు సీపీ తెలిపారు.హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని ,లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించగలరు.

## అతిథి అధ్యాపకుల కు నెలవారి జీతాలు ఇవ్వాలి

**- వి సి కి వినతి**



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 6, మేజర్న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీలో పని చేస్తున్నటువంటి అతిథి అధ్యాపకులకు నెలవారి జీతాలు ఇవ్వాలి ని ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి రాజశేఖర్ ని వీసీ చాంబర్లో అతిథ్యాపకులు కోరడం జరిగింది. అలాగే ఆంధ్ర యూనివర్సిటీలో పని చేసినటువంటి ప్రొఫెసర్ ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్ చైర్ ప్రొఫెసర్లను చాలామందికి సమయం అయినందున ఎయిడెడ్ ఫ్యాకల్టీ వలె ఒక పాలసీ నిర్ణయాన్ని ఆంధ్ర యూనివర్సిటీ అధికారులు ప్రకటించాలని అతిథి అధ్యాపకులు కోరుతున్నారు. వీరిలో ఎక్కువమంది ఇండస్ట్రియల్ స్పాన్సర్షిప్ మీద ఆంధ్రా యూనివర్సిటీలో జాయిన్ అయినవారే. ఇప్పుడు స్పాన్సర్షిప్ అయిపోయినందున వారికి ఏయూ ద్వారానే జీతభత్యాలు ఇవ్వటం అనేది జరుగుతున్నది. దాని వలన వర్సిటీకి ఆర్థిక భారం కూడా ఎక్కువగానే ఉన్నది. వారి స్థానంలో అతిథి అధ్యాపకులకు అవకాశాలు ఇవ్వని అతిథి అధ్యాపకుల సంఘం యూనివర్సిటీ వీసీ ని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీ నన్, డాక్టర్ ప్రసాద్ దాస్ ,విక్రమ్ ,మహేష్, సురేంద్ర, శ్రీను మాథ్యూస్, రవిచంద్ర ,సులోచన ,రజిని వర్మ,మీనాక్షి వెంకటరమణ ,చందన, ద్రాక్షాయని, నారాయణ ,వెంకట రత్నం,దేవదానం, శ్రీను,మురళి, రెహమాన్ తదితరులు వీసీని కలిసిన వారిలో ఉన్నారు.

## గీతం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో సిపీఆర్ పై అవగాహన




**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 6, మేజర్న్యూస్:** గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో సిపీఆర్ ద్వారా ప్రా ణాలు కాపాడ వచ్చని యువతకు అవగాహన కలిపించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా విభాగం (ఎన్ఎస్ఎస్), గీతం ఆస్పత్రి వైద్య నిపుణుల సహకారంతో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. గుండె కొట్టుకోవడం ఆగిపోయిన సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్తో కూడిన రక్తన్ని ప్రసారం చేసి ప్రాణాలు కాపాడటంలో సిపీఆర్పయోగాలను వైద్యులు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వేదుల భరద్వాజ, డాక్టర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లకు సిపీఆర్ పై శిక్షణ ఇచ్చారు.

## రామాలయంలో భక్తులకు అన్నదాన ప్రసాదం



**ఆరిలోవ, నవంబర్ 6, మేజర్న్యూస్:** జీవీఎంసీ, 13 వార్డు పరిధిలో గల వేర్సి దుర్గ నగర్ శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ సాయి సహిత దేవాలయంలో గ్రామ, ఆలయ ప్రెసిడెంట్ పి ఐ బాలరాజు నేతృత్వంలో పోలవరపు అప్పారావు గురమ్మల కుమారుడు జయరాం భవానీ దంపతుల ఆర్థిక సహాయంతో సుమారు 120 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు. కమిటీ సభ్యులు అన్నదాతా సుఖీభవ అంటూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సేవలో భాగంగా స్థానిక సాయి సేవకుడు, పాలకవర్గ సభ్యులు, భవానీలు. స్వాములు పాల్గొన్నారు.




## గొలుసు దుకాణాలపై బైండోవర్ కేసులు



**పూసపాటి రేగ, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో మద్యం గొలుసు దుకాణాలను నిర్వ హించి పట్టుబడిన వారిపై బైండోవర్ కేసులను ఉప తాసిల్దార్ సంజీవ్ కుమార్ గురువారం నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో 11 మంది మద్యం గొలుసు దుకాణాలను నిర్వహించి పట్టుబడటంతో వారు మరల గొలుసు దుకాణాలను నిర్వహించ కుండా బైండోవర్ కేసులను నమోదు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు భోగాపురం ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ తెలిపారు. బైండోవర్ కేసు నమోదు అయిన వారు మరలా సంవత్సరకాల వ్యవధిలో గొలుసు దుకానాలు నిర్వహించిన అటువంటివారు పట్టుబడితే లక్ష రూపాయలు జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి వస్తుందన్నారు.

## రికార్డుల మాయాజాలానికి

# బ్రేక్ పడేనా



### – భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండో రోజు కొనసాగిన ఏసీబీ దాడులు

### – ముమ్మరంగా తనిఖీలు చేస్తున్న ఏసీబీ బృందం

### – కోర్ట్ ఎటాచ్ మెంట్ ఆస్తుల మారు రిజిస్ట్రేషన్లపై ఆరా – సమగ్ర నివేదిక తేలేదెప్పుడు

**భోగాపురం, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండో రోజు ఏసీబీ సోదాలు కొనసాగాయి. గురువారం 9:30 నుంచి నిర్విరామంగా అర్ధరాత్రి వరకు డిఎస్పి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఒక కొలిక్కి వచ్చిన తర్వాత నుంచి భూముల రిజిస్ట్రేషన్లు ఊపందుకుంది. ప్రధానంగా ఆయా భూములకు సంబంధించి ప్రధానమైన సెటిల్మెంట్లన్నీ బ్రోకర్ల నుండే రిజిస్టర్ కార్యాలాయాన్నే ఒక వేదికగా మార్చాలంటూ తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. వీటినే పరిగణలోకి తీసుకొని ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని సమాచారం. ఇప్పటికే కొన్ని రికార్డుల్లోని లోపాలను కూడా బయటపడ్డాయని వాటికి సంబంధించి పూర్తి ఆధారాలను బయటికి తీసేందుకు ప్రత్యేక బృందం రంగంలో దిగే అవకాశం ఉందని సంబంధిత



అధికారులే చెబుతున్నారు. ప్రధానంగా ఏడాదిలో ఇటు భూములు గాని గృహాలకు సంబంధించి కోర్టు ఎటాచ్మెంట్లో ఉన్నవి కూడా తేదీలు మార్చు చేసి రిజిస్ట్రేషన్లు చేశారన్నది కీలక అంశంగా ఏసీబీ అధికారులు నిఘా పెట్టారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటిలిజెన్స్, సిబిఐ, న్యాయస్థాన బృందం సైతం ఎటాచ్మెంట్ జరిగిన ఆస్తులను చూసినట్లు బోగట్ట. ఇదిలా ఉండగానే డాక్యుమెంట్ రైటర్ల నుంచి పర్సంటేజ్ రూపంలో అందుతున్న కాసుల బేరాలను కూడా అధికారులు సీరియస్ గా ప్రస్తావిస్తున్నారు. అయితే అర్ధరాత్రి వరకు జరిగిన ఏసీబీ సోదాల్లో పూర్తిస్థాయి నివేదిక ఉన్నతాధికారుల ద్వారా వెల్లడిస్తామని డిఎస్పి ఎన్ రమ్య తెలిపారు. కార్యాలయంలో సోదాలు జరిగినటువంటి ఏ విషయాన్ని కూడా బయటకు పొక్కకుండా పలు జాగ్రత్తలు వహించారు. సమగ్ర నివేదిక వచ్చిన తరువాతనే ఎలాంటి చర్యలు ఉంటాయనేది వేచి చూడాల్సిందే.

## పర్యావరణ పరిరక్షణ లక్ష్యం కావాలి

### ఎన్ఎస్ఎస్ శిబిరంలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, నవంబరు 6, మేజర్ న్యూస్ :** వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలన్న లక్ష్యంతో పంచాయితీ రాజ్, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో నడిచి మొక్కలను నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని పేరాపురంలో నిర్వహించిన జాతీయ సేవా శిబిరం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా వన సంపదను పెంపొందించుకోవచ్చునని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఉపముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్, అటవీ శాఖ ద్వారా రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఆ శాఖను ఎంపిక చేసుకున్నారని తద్వారా అటవీ సంరక్షణకు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని అందులో అందరు భాగస్వామ్యం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే మాధవి అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, జలపారి శివ, పతివాడ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ రైతు శ్రీరామ్ మూర్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లు పెను ప్రమాదమని గుర్తించుకోవాలి

### – ఎస్సై నారాయణరావు



**గుర్ల, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** చెడు అలవాట్లు పెను ప్రమాదమని గుర్తు ఎరగాలని లేదంటే జీవితాలు తారుమ రయ్యే ప్రమాదం ఉందని గుర్ల ఎస్ఐ నారాయణరావు హెచ్చరించారు.మండల కేంద్రమైన గుర్లలో బుధ వారం రాత్రి అక్కడ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలని లేదంటే వ్యసనాలకు బానిస అయ్యే ప్రమాదం ఉందని అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు.ఈ మధ్యకాలంలో యువత పెడదారిని పడి వ్యస నాలకు బానిస అవుతున్నారని వివరించారు.అంతేకాకుండా సైబర్ నేరాలు పైన అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.ఈవి టీజింగ్ పాల్పడి ఎంతమంది విద్యార్థులు నేరస్తులు అవుతున్నారని దానివలన వారి జీవితాలు నాశనం అవుతున్నాయని పిల్లలకు అవగాహన కల్పించే బాధ్యత తల్లిదండ్రు లపై ఉందన్నారు. అంతేకాకుండా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని దీనివలన ఎక్కువ మొత్తంలో జరిమానా చెల్లించవలసి ఉంటుందని హెచ్చరించారు.మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వరాదని అవగాహన రాహిత్యంతో డ్రైవ్ చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉందని వివరిస్తూ తండ్రి నేరస్తులు అవుతాడని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండి పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత



**చీపురుపల్లి నవంబర్ 6 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి మండల పరిధిలో గల పంచాయతీ వీధుల వారీగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తున్నామని ఎంపీడీవో ఇప్పలవలస సురేష్ చెప్పారు. పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గురువారం మేజర్ పంచాయతీ పరిధిలోని రామాంజనేయ కాలనీ, జి.అగ్రహారం తదితర ప్రాంతాల్లో కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో మరుగునీటి నిల్వలు ఏ ప్రాంతంలో ఉండకుండా తగిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ అంటురోగాలు దరి చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పేరుకుపోయిన నిల్వ చెత్తలను జెసిబి తో తొలగించి ట్రాక్టర్ల ద్వారా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై.ఝాన్సీరాణి, జూనియర్ సహాయకులు నాసక రామ్మోహన్ రావు, సీదర్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

## మెంటాడ మార్పుపై ఎటువంటి ప్రతిపాదన చేయలేదు : మంత్రి సంధ్యారాణి





**విజయనగరం టౌన్, నవంబర్ 6 మేజర్ న్యూస్ :** మెంటాడ మండలాన్ని మన్యం జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి తాను ఎటువంటి ప్రతిపాదన చేయలేదని గిరిజన శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి చేశారు. సభాముఖంగా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మెంటాడ మండల అధ్యక్షుడు రెడ్డి సన్యాసినాయుడు మెంటాడ మండలం జిల్లా మార్పుపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని, దానిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని సభాముఖంగా మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి మండలాన్ని మన్యంలో చేర్చాలని తాను ఎటువంటి కాగితాలు ప్రభుత్వానికి అందివ్వలేదని స్పష్టం చేశారు. పత్రికల్లో వచ్చే కథనాలను ఆధారంగా చేసుకుని నాయకులు ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారు తప్పితే ఇప్పటివరకు ఎవరూ తనకు ఎటువంటి విజ్ఞప్తి చేయలేదని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళనలు చేసి ఈ అంశంపై రచ్చ చేయవద్దని సూచించారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఆ మూడు జిల్లాల ప్రజలు నుంచి వచ్చిన వినతులు తప్ప, మెంటాడ మండలం మార్పుపై ఎటువంటి కాగితాలు గానీ, ప్రతిపాదనలు గానీ లేవని తెలిపారు. ఈ అంశంపై జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ రావు సమన్వయం చేస్తూ, మంత్రి సంధ్యారాణి మెంటాడ మండలం మార్పుపై ఎటువంటి పేపర్ గానీ, ప్రతిపాదనలు గానీ పెట్టలేదని సభాముఖంగా తెలియచేశారని, ఒకవేళ ప్రభుత్వం అటువంటి నిర్ణయం ఏదైనా తీసుకున్నా తన నియోజక వర్గ ప్రజల ఆకాంక్ష మేరకు మంత్రి దాన్ని అడ్డుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు.

# ఈ నెల 11న నరసన్నపేట లో నిరసన ర్యాలీ..

**-ధర్మాన కృష్ణచైతన్య**



**నరసన్నపేట, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం ఒక ప్రైవేట్ కళ్యాణమండపం లో వంద్రాయి - కె.జె పురం - కూర్మనాధపురం - రామకృష్ణాపురం - మదనాపురంలి క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తల తో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11న నరసన్నపేట పట్టణం లో నిరసన ర్యాలీ జరుగును . ఈ ర్యాలీ పార్టీలకతీతంగా విద్యార్థులు యువకులు అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు అవ్వాలని కోరారు . అలాగే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేగవంతం చేయాలని చూచించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, జిల్లా కార్యదర్శి యాళ్ళ శ్యామసుందర్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు యడ్ల రంగారావు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గెల్లంకి వెంకటరావు , మండల యూత్ అధ్యక్షులు కొండాల బాబురావు మండల బీసీ సెల్ అధ్యక్షులు కాళ్ళ సింహాచలం, మండల వాలంటీర్ సెల్ అధ్యక్షులు మెండ వైకుంఠరావు,మాజీ పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు పోలాకి కేశవరావు , మండల ఉప అధ్యక్షులు బొంగు కొండయ్య, సర్పంచ్లు పొన్నాన మోహన్, సాధు కిరణ్ , అరియాపల్లి లక్ష్మీ, సాగిపల్లి దండాసి, ఎంపిటిసి చెంచల సింహాచలం , పారాశెల్లి తేజేశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శి ధర్మాన రామకృష్ణ, గడ్డిబోయిన కుమార్ , సత్తారు రవి , మండల యూత్ ప్రధాన కార్యదర్శిలు మామిడి కోటేశ్వరరావు, గెల్లంకి అనిల్,వరుదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పండుగను వైభవంగా నిర్వహించాలి



**- ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు ఉండకూడదు**
**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**
**- అరసవల్లికి అనుసంధాన రోడ్లు పరిశీలన**
**- పారిశుధ్యం, తాగునీరు ఏర్పాటుకు అధికారులకు సూచనలు**

**శ్రీకాకుళం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** అరసవల్లి పండుగను అత్యంత వైభవోపేతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అరసవల్లి పండుగలను పురస్కరించుకొని అసిరి తల్లి అమ్మవారిని దర్శనం చేసుకొని గురువారం అరసవల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అరసవల్లికి అనుసంధానంగా ఉన్న రోడ్లను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే గ్రామంలో పాడైన రోడ్లకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు వివరించారు. ముఖ్యంగా గ్రామంలో ఎక్కడా పారిశుధ్యం లోపం లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడం, కాలువలను శుభ్రం చేయడం వంటి పనులు సకాలంలో చేయాలని తెలిపారు. అదే విధంగా తాగునీటికి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. బయోటాయిలెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. అదే విధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని రోడ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ఉండాలని, ముఖ్యంగా పార్కింగ్ స్థలాలపై దృష్టి సారించి పండుగలకు వచ్చే వారికి సూచనలు చేయాలని వివరించారు. పండుగకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ దృష్ట్యా అన్ని శాఖల సిబ్బంది సమన్వయం చేసుకొని ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. పండుగ అనంతరం కూడా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పండుగ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలతో కలసి పర్యటించారు.

## 4000 విలువచేసిన విద్యుత్ వైరు చోరీ

**- పాఠశాలలో తరచూ చోరీలు**



**కోటబొమ్మాళి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరచుగా చోరీలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొద్దీ నెలల క్రితం నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లలోని రూ .40 వేలు విలువైన కుళాయిలు ట్యాప్లు చోరీ జరగగా, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు వాపోయారు. అలాగే బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ. 4000 విలువచేసిన విద్యుత్ వైరును కత్తిరించకుపోవడంతో పాఠశాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కాగా ఇటీవల జరిగిన కొత్తమ్మ తల్లి ఉత్సవాల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి రూ 20,000 విలువచేసే తాగునీటి కుళాయిలు ధ్వంసం చేశారని హెచ్‌ఎం తెలిపారు. దీంతో పాఠశాల ఆస్తులకు తీరని నష్టం వాటిల్లుతోందని, పోలీసులు దృష్టి సారించాలని కోరారు.

## చెక్ డ్యాములుతో భూగర్భ జలాలు పొందుతాయి



**కోటబొమ్మాళి, నవంబరు 6, మేజర్‌న్యూస్:** జిల్లాలో భూగర్భ జలాలు పెంపును చెక్ డ్యామ్ నిర్మాణం ఎంతో అవసరమని ఎన్‌ఆర్‌ఈజీఎస్ పి డి రమేష్, జియాలాజిస్ట్ అప్పలనాయుడు అన్నారు. గురువారం మండలంలో గల కొత్తపల్లి. కోటబొమ్మాళి గ్రామంలో గల చెరువులు కొండవాగులు పరిశీలించారు . చెక్ డాములు, చెక్ వాల్స్ నిర్మాణాలు కు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలను 3 నుండి 8 మీటర్లకు పెరిగే విధంగా రీఛార్జ్ స్ట్రక్చర్స్ గుర్తించి చెక్ డాం నిర్మాణాలను చేపట్టేందుకుగాను అనువైనప్రదేశాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీ. లోకేష్. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏ.పీ.వో జి. హరిప్రసాద్, టి. రాంబాబు, హే దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




## జూదం - బహిరంగ మద్యపానం నిషేద్ధం

**- కోర్టు వారు తీర్పును అనుసరించి సోషల్ సర్వీస్ లో భాగంగా ప్లకార్డులు ప్రదర్శన**
**- చట్టాన్ని గౌరవించి, జూదం - బహిరంగ మద్యపానానికి దూరంగా ఉండాలి**
**- టౌన్ డీఎస్పీ సి హెచ్ వివేకానంద**



**శ్రీకాకుళం, నవంబర్ 06, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం సెకండ్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ కె. శివరామకృష్ణ బుధవారం వెల్లడించిన తీర్పును అనుసరించి సామాజిక సేవలో భాగంగా పేకాటలో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులు శ్రీకాకుళం వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని పిఎస్అర్ కూడలి వద్ద జూదం ఆడటం చట్ట రీత్యా నేరం,బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేద్ధం అనే ప్లకార్డులు ప్రదర్శించారు. జూదం మరియు మద్యపానం వలన వ్యక్తిగత,కుటుంబ, సామాజిక జీవితాలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఇటీవల శ్రీకాకుళం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై నమోదు చేసిన కేసు పై విచారణ జరిపిన శ్రీకాకుళం సెకండ్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ కె. శివరామకృష్ణ గారు బుధవారం తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో ఐదుగురు ముద్దాయిలకి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా తోపాటు పది రోజులు శ్రీకాకుళం పట్టణము నందు గల ముఖ్యమైన కూడలిలో, జూదం నిషేధము, బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధము, వంటి ప్లకార్డులు ఉదయం సాయంత్రం ప్రదర్శించాలని మెజిస్ట్రేట్ వారు తీర్పు మేరకు పై ఐదుగురు వ్యక్తులు గురువారం ఉదయం శ్రీకాకుళం పీఎస్ఆర్ కూడలిలో జూదం ఆడరాదుని,చట్ట రీత్యా నేరమని,బహిరంగంగా మద్యపానం నిషేధం అనే శీర్షికలతో శ్రీకాకుళం వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి సిహెచ్ వివేకానంద మాట్లాడుతూ.. శ్రీకాకుళం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు ఇచ్చిన తీర్పు మేరకు, పేకాటలో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులు సామాజిక సేవలో భాగంగా ప్లకార్డులు పట్టుకుని జూదము మద్యపానం నిషేధం మని తెలిపారు. సదురు వ్యక్తులు తమ తప్పిదాన్ని గ్రహించి,ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శన ద్వారా తెలిపారు.జూదం, మద్యపానం వంటివి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతాయిని,ప్రతి ఒక్కరూ జూదం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని,చట్టాన్ని గౌరవించాలని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడిపు నాయుడు, టూ టౌన్ సీఐ ఈశ్వరరావు,ట్రాఫిక్ సిఐ నాగరాజు ,వన్ టౌన్ ఎస్సై హరికృష్ణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

నరసన్నపేట, నవంబర్ 6 మేజర్ న్యూస్:రెల్లివలస గ్రామంలో ట్రాక్టర్ బోల్తా ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలు పాలయ్యారు.ట్రాక్టర్ సహాయంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తా పడి నడగాం గ్రామానికి చెందిన బాణాల.రాము అక్కడకక్కడే మృతిచెందగా జోగి.రాంబాబు కు ఒక కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి సమాచారం తెలియవలసి ఉంది.





సూర్య
శుక్రవారం 07 నవంబర్ 2025

# క్యాన్సర్ పై మరింత అవగాహన అవసరం

**– మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డా. రమావత్ దేవ్**



**ఆరిలోవ, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రమాదకరమైన, కానీ నివారించగల క్యాన్సర్‌లలో ఒకదానిపై దృష్టి సారించే సమయం. మెడికవర్ హాస్పిటల్స్ భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల పెరుగుతున్న సంఖ్యపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇది పొగతాగేవారిలో మాత్రమే కాకుండా, గాలి కాలుష్యం, పర్యావరణ విషతుల్యాలకి గురయ్యే పొగతాగని వారిలో కూడా పెరుగుతోంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కారణంగా సంభవించే మరణాల ప్రధాన కారణంగా కొనసాగుతుంది. దీని ప్రారంభ లక్షణాలను (నిలకడైన దగ్గు, కారణం లేని బరువు తగ్గడం, లేదా ఊపిరి తిత్తి సమస్యలు) సకాలంలో గుర్తించకపోవడం."తొలిదశలో గుర్తించడం అత్యంత కీలకం" అని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. రమావత్ దేవ్ పేర్కొన్నారు. "మీ ఊపిరితిత్తులను కాపాడుకోవడం అంటే మీ జీవితాన్ని కాపాడుకోవడం,ఈ నవంబర్ నెలను ఊపిరితిత్తుల క్యాన్సర్ అవగాహనా నెలగా గుర్తిస్తారు. మనమందరం ఆ ప్రతిజ్ఞ చేయాలి," అని మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది.

# ఢిల్లీ సదస్సుకు వీఎంఆర్డీఏ చైర్మన్ హాజరు



**విశాఖపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఈ నెల 7 నుంచి 9 వ తేదీ వరకూ కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో జరుగుతున్న 18 వ అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్పో -2025 కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా అందిన ఆహ్వానం మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ తరుపున సదస్సుకు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , జాయింట్ కమిషనర్ కె రమేశ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. దీంట్లో భాగంగా వీరిద్దరు ఢిల్లీకి పయనమయ్యారు. ఈ సదస్సులో వీఎంఆర్డీఏ ద్వారా చేపడుతున్న పట్టణాభివృద్ధి, సదుపాయాల కల్పన, ఇతర సౌకర్యాలపై సదస్సులో వివరించనున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ గృహ , పట్టణ అభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా పరిశీలించనున్నారు.

# 13 వార్డు లో వైసిపి సంతకాల సేకరణ

**– వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్**



**ఆరిలోవ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు విష్ణుపురి కాలనీలో విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో వైసిపి వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ నాయకులు, కార్యకర్తలు సుక్కి సురేష్, విమల తో కలసి గడప గడపకు వెళ్ళి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఉపయోగాలను పేదలకు వాటికి అనుబంధంగా వచ్చే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి వస్తె పేద ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుంది అని అలాగే వెనుకబడిన రాష్ట్రం సతీష్గఢ్ లాంటి రాష్ట్రాల్లో ప్రభుత్వం ప్రైవేటు కు ఇచ్చిన మెడికల్ కాలేజీలు తిరిగి ప్రభుత్వంలోకి తీసుకుంటుంటే మన రాష్ట్రంలో కూటమి ప్రైవేటు వైపు మొగ్గు చూపడం ఇటు మెడిసిన్ విద్యార్థులకు అలాగే పేదలకు వైద్యం దూరం చేస్తున్న విధానాలను వార్డు ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించి కోటి సంతకాల సేకరణ అప్లికేషన్ పైన చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ యూ సివిల్ ఇంజనీరింగ్ లో భావన హేమావాణి కి డాక్టరేట్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఏ.ఎన్. ఎన్.-బెస్ట్ ఎక్స్టెండెడ్ స్టాటిస్టికల్ మోడలింగ్ ఆఫ్ ఎయిర్. క్వాలిటీ ఏట్ సనత్నగర్ హైదరాబాద్ ఇండియా" అనే అంశంపై ఆంధ్ర యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డా. జి.వి.ఆర్. శ్రీనివాస రావు గైడెన్స్ తో పరిశోదన. భావన హేమావాణి పూర్తి చేశారు. ఆమె పరిశోధనలో ఎయిర్ క్వాలిటీ (వాయు నాణ్యత) ను అంచనా వేయడం విశ్లేషించడం కోసం ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్వర్క్ ఏ ఎన్ ఎన్ అడ్వాన్స్ మల్టివేరియేట్ స్టాటిస్టికల్ మోడల్స్ ఉపయోగించారు. ఈ స్టడీలో బి టీ ఏక్స్ కాంపౌండ్స్ ఇంటర్స్పివస్ రేషియోల ద్వారా పొల్యూషన్ సోర్సు గుర్తించారు. ఈ పరిశోదనలో గత 10 సంవత్సరాల డేటాను ఉపయోగించి ఎన్ ఏ ఆర్ ఏక్స్, ఏ ఎన్ ఎన్ మోడల్ ద్వారా వచ్చే 10 సంవత్సరాల వాయు కాలుష్య స్థాయులను ప్రిడిక్ట్ చేశారు. ప్రిడిక్ట్ చేసిన ఏ క్యూ ఐ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ విలువలను అందుబాటులో ఉన్న వాస్తవ ఏ క్యూ ఐ డేటాతో కంపేర్ చేశారు. ఫలితాలు హై ఆక్యూరని చూపించాయి. ప్రిడిక్షన్ ఎర్రర్ చాలా తక్కువగా ఉందని రుజువైంది. ఆమె రీసెర్చ్ ఫలితాలు ఐదు రిప్యూటెడ్ జర్నల్స్ లో పబ్లిష్ అయ్యాయి. అలాగే ఈ మోడలింగ్ ఫ్రేమ్ వర్క్ ఆధారంగా ఇండియన్ పేటెంట్ ఆఫీస్ లో ఒక పేటెంట్ కూడా ఫైల్ చేశారు. ఈ వర్క్ ఎఫిషెంట్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ స్ట్రాటజీస్ రూపకల్పనకు సైంటిఫిక్ బేసిస్ అందించడమే కాకుండా పొల్యూషన్ సోర్స్ లను గుర్తించడానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం హేమావాణి బెంగళూరులో ఈ.ఎస్.జి కన్సల్టెంట్ గా పనిచేస్తూ సస్టైనబిలిటీ ఎన్విరానమెంటల్ గవర్నెన్స్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. ఈ సందర్భంగా ఏ యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి పి రాజ శాఖర్ ఛాంబర్ లో భావనకు పరిశోదనా ప్రొశసీడింగ్ ఇచ్చి అభినందనలు తెలిపారు.

# సోరియాసిస్‌పై గీతం ఆసుపత్రి వైద్యశిభిరం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** సోరియాసిస్ వ్యాధి కారణాలు, లక్షణాలు, చికిత్సపై ప్రజలలో అవగాహన కలిగించిదానికి గాను గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) చర్మవాధుల చికిత్సా విభాగం (డెర్మటాలజి) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతం ఆసుపత్రి డెర్మటాలజీ విభాగం అధిపతి డాక్టర్ రాహుల్ రాయ్ మాట్లాడుతూ దేశంలో 2 శాతం జనాభా సోరియాసిస్ తో బాధపడుతున్నారని, ప్రాధిమిక దశలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా చూడవచ్చునని తెలిపారు. సోరియాసిస్ శరీరం అంతటా వ్యాపిస్తే బయటకు రావడానికి మానసికంగా ఇబ్బందులు పడతారన్నారు. గీతం ఆసుపత్రిలోని తమ విభాగంలో అధునాతన చికిత్సా విధానాల ద్వారా వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ సదర్భంగా ఉచిత వైద్య శిభిరానికి హజరైన వారికి రక్త పరీక్షలు, స్కిన్ బయాప్సీ వంటి పరీక్షలు నిర్వహించారు. తమ విభాగంలో లేజర్ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. భీమిలి ప్రాధమిక వైద్య కేంద్రంలో సహితం సోరియాసిస్ ఉచిత అవగాహన, వైద్య పరీక్షా శిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్.పి.రావు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ప్ర ప్రథమంగా తృప్తి క్యాంటీన్ ప్రారంభం

**– ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలలో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు**



**విశాఖపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా విశాఖ నగరంలో ప్ర ప్రదమంగా తృప్తి క్యాంటీన్ ఆర్కే బీచ్ సమీపంలో ప్రారంభించడం జరిగిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో, జీవీఎంసీ యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం సత్యవేణి లతో కలిసి ఆర్కే బీచ్ లో తృప్తి కాంటీన్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రుటా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే ఆశయ సాధన దిశగా ప్రప్రదంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ లో తృప్తి క్యాంటీన్ ను ప్రారంభించమన్నారు. విశాఖ నగరంలో ఐదు క్యాంటీన్లు ప్రారంభించవలసి ఉందని ముందుగా ఆర్కే బీచ్ లో ప్రారంభించడమైనదన్నారు. ఇది పూర్తిగా డ్వాక్రా మహిళలచే నిర్వహింపబడుతుందని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అతి తక్కువ ధరలతో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు తృప్తి క్యాంటీన్ లో లభిస్తాయన్నారు. ప్రజలు ఈ తృప్తి క్యాంటీన్లను వినియోగించుకోవాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలను, డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్నారని , ఆ దిశగా నగరంలో ప్రప్రదంగా తృప్తి క్యాంటీన్ ను ఆర్కే బీచ్ లో ప్రారంభించి ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందిస్తుందని అందులో భాగంగా ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆరోగ్య భద్రతను కల్పిస్తూ వారికి వ్యాపార మార్గాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ప్రారంభమైన తృప్తి కాంటీన్ లో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



కల్పించిన ఈ తృప్తి క్యాంటీన్లను మహిళలచే నిర్వహించబడుతుందని మహిళల ఆర్థిక బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తృప్తి క్యాంటీన్లను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ యుసిడి ఏపీడీలు, సివోలు, రిసోర్స్ పర్సన్లు ,స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎం సహాయనిధి ఆపదలో ఉన్న కుటుంబాలకు అండ

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచే క్రమంలో, ఇప్పటివరకు 102 మంది లబ్ధిదారులకు సుమారు ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించగలిగామని ఆయన వెల్లడించారు. గురువారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఆయన నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ ఒక్కరోజే 11 మంది లబ్ధిదారులకు రూ. 5,47,527/- (ఐదు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు) విలువైన చెక్కులను స్పీకర్ స్వయంగా అందజేశారు. ఈ లబ్ధిదారులలో నర్సీపట్నం మున్సిపాలిటీ నుండి ఇద్దరు, రూరల్ మండలం నుండి ఇద్దరు, మాకవరపాలెం మండలం నుండి ముగ్గురు, నాతవరం మండలం నుండి నలుగురు ఉన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ఫలాలు అందేలా వ్యక్తిగత చొరవ తీసుకుంటాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు. పిఎసిఎస్ అధ్యక్షులు బోలేం రాంప్రసాద్ . కొండ్రు మరిడియ్యా యాదగిరి దాసు. మాకవరపాలెం, నాతవరం మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, నందిపల్లి వెంకటరమణ, ఇతర ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మెంథా తుఫాన్ తో 649.84 హెక్టార్లలో వరి పంటకు నష్టం

**- గుర్తించిన వ్యవసాయ శాఖ**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 6 ,మేజర్ న్యూస్:** జిల్లాలో మెంథా తుఫాన్ కారణంగా గత నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో 17 మండలాలకు సంబంధించి పంటలు ముఖ్యముగా పల్లపు ప్రాంతాల్లో గల వరి పంట నీట మునిగిందని తమ సిబ్బంది గుర్తించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మొత్తం మీద 3553 మంది రైతులు యొక్క 649.84 హెక్టార్ల విస్తీర్ణం పంట నష్టం కలిగిందని తెలిపారు. ఈ పంటలో నమోదు చేసుకున్న రైతుల వివరాల ఆధారంగా నష్టము నమోదు ప్రక్రియను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేశామని తెలిపారు. సంబంధిత వివరాలతో కూడిన లిస్టులను రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించామని అన్నారు. పంట నష్టం పై రైతులు లేవనెత్తిన అంశాలు కూడా పరిగణలో తీసుకుని పంట నష్టము తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించామని తెలిపారు.

# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 6, మేజర్‌న్యూస్:** ప్రత్యేక సమగ్ర సవరణ ఏర్పాట్లు పూర్తి చేయాలని, సమగ్రంగా నిర్వహించాలని ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.వి.ఆర్), 2026 కొరకు సన్నాహక చర్యలలో భాగంగా, ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఇ.ఓ) గురువారం రాష్ట్రంలోని అందరు కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒక శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు. 1951 నుండి 2022 వరకు ఎస్.ఐ.ఆర్ 8 సార్లు జరిగిందని, ఆంధ్రప్రదేశ్లో చివరిసారిగా 21 సంవత్సరాల క్రితం 2002లో జరిగిందని సి.ఇ.ఓ తెలియజేశారు. తరచుగా వలసలు వెళ్లడం, ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకోవడం, మరణించిన ఓటర్లను తొలగించకపోవడం మరియు విదేశీయులను తప్పుగా చేర్చడం వంటి కారణాల వల్ల ఇప్పుడు ఎస్.ఐ.ఆర్ చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఎస్.ఐ.ఆర్ యొక్క ముఖ్య ప్రక్రియలను మరియు జిల్లా ఎన్నికల అధికారుల పాత్రను సి.ఇ.ఓ వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి కొత్త పోలింగ్ కేంద్రాల అవసరాన్ని అంచనా వేయాలని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండరాదని, 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్లను చివరి ఎస్.ఐ.ఆర్ రోల్, అనగా 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయడాన్ని వెంటనే పూర్తి చేయాలని విశదీకరించారు. కలెక్టర్లందరూ ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ గురించి తెలుసుకోవాలని, అలాగే తమ పరిధిలోని ఇ.ఆర్.ఓ.లు / ఎ.ఇ.ఆర్.ఓ.లు / బి.ఎల్.ఓ.లు / సూపర్వైజర్లందరికీ సమగ్ర శిక్షణను నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా, బి.ఎల్.ఓ. ఐ.డి. కార్డుల పంపిణీని ఒక వారంలోగా పూర్తి చేయాలని, మరియు "బుక్ ఎ కాల్ విత్ బి.ఎల్.ఓ." మాడ్యూల్లో స్వీకరించిన అన్ని అభ్యర్థనలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చూడాలని తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు విదేశాలలోను ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు



**అనకాపల్లి ప్రతినిధి ,నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఎం.వి.ఆర్ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశ్రమల స్థాపన.తన స్నేహితులతో కలిసి దుబాయ్ నందు పరిశ్రమ ఏర్పాటు రష్యా తో సహా తొమ్మిది దేశాలలో ఇండస్ట్రీస్ కు సన్నాహాలుఏర్పాటల్లో ఎం.వి.ఆర్. మన దేశంతో పాటు విదేశాలలో ఉంటున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపించే పనిలో భాగంగా వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ముందడుగు వేస్తున్నారు. దీనిలో భాగంగా, తన తోటి పారిశ్రామికవేత్తలతో దుబాయ్ దేశములో ప్రధాన కేంద్రముగా అంతర్జాతీయ స్థాయిలో ఒక ఇండస్ట్రీని స్థాపించి నిరుద్యోగ యువతకు జీవనోపాధిని కల్పిస్తున్నారు. అంతేకాకుండా, విదేశాలలో తమ కంపెనీలను స్థాపిస్తూ, అక్కడ ఉండేటటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎం వి ఆర్ ప్రణాళికలను రూపొందిస్తున్నారు. సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఎంతోమంది యువత ఎదురుచూస్తున్నటువంటి సమయంలో, ఎం.వి.ఆర్ స్థాపిస్తున్న పరిశ్రమల వలన కొంత మేరకు ఆ నష్టాన్ని భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయని ఇతర పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. కాయకష్టం చేస్తూ ఎంతో దుర్లభమైన జీవితాన్ని అనుభవిస్తున్న కొంతమందికైనా, ఈ పరిశ్రమల స్థాపన వలనైనా మేలు జరుగుతుందని నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మా యొక్క కష్టసుఖాలను, ఇంటి బాధ్యతలను తీర్చే పెద్దకొడుకుగా ఎం.వి.ఆర్ ఇస్తున్న ధైర్యం మరువలేనిదని యువత పేర్కొంటున్నారు. తలలో నాలికలా అందరితోనూ కలిసి మెలిసి, ప్రతి ఒక్కరిని అభిమానించే వ్యక్తికి చెందిన పరిశ్రమల్లో ప్రవేశించేందుకు నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. మా కాళ్ళ మీద మేము నిలబడే విధంగా ఉండేందుకు, ఇటువంటి పరిశ్రమలు స్థాపించడం ఎం.వి.ఆర్ కు మాత్రమే చెల్లిందనే భావన నిరుద్యోగులలో మెండుగానే ఉందని చెప్పవచ్చు. ఆర్థికంగా సామాజికంగా ఇంకా ఎంతో ఎత్తు ఎదిగి, ఉన్నతమైన స్థానంలోకి వెళ్లి... ఉపాధి- ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

## డేటా ఆధారంగా సుపరిపాలన

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 6, మేజర్ న్యూస్: డేటా ఆధారంగా సుపరిపాలన అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయం నుండి 'డేటా ఆధారిత పాలన' అంశంపై ఉన్నతస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఎం మాట్లాడుతూ డేటా ఆధారంగా చేసే పరిపాలన వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటీవల వచ్చిన మోంథా తుఫాను ను సమర్థంగా ఎదుర్కోవడానికి డేటా ఎంతగానో ఉపయోగపడిందని చెప్పారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాల్సిన ఆవశ్యకత ప్రతీ శాఖపైనా ఉందని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్స్ లో భాగంగా శత శాతం ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాలను విజన్ యూనిట్స్ గా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వర్చువల్‌గా పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి



**రావికమతం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎండిఓ మహేష్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రాగునీరు విద్యుత్, పారిశుధ్యం నిర్వహణలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జల జీవన్ మిషన్ లో చేపట్టిన పనులకు నిధులు విడుదల లో జాప్యం అవుతున్నందున కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో పనిచేయలేదని ఏఈ భగవంతు రావు ఎండిఓ దృష్టికి తీసుకు వచ్చారు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో వివిధ పాఠశాలల తరగతి గదులు కారిపోతున్నాయని ఎంఈఓ లింగమూర్తి తెలియజేశారు. విద్యుత్ శాఖ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా చెట్లను నరుకుతున్నందున త్రాగునీటి సరఫరాకు అవరోధం ఏర్పడుతుందని పంచాయతీ కార్యదర్శులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎండిఓ మాట్లాడుతూ సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన అన్ని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇకపై విద్యుత్ శాఖ సిబ్బంది పంచాయతీ అనుమతి లేకుండా చెట్లను తొలగించవద్దని ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే ఇంజనీరింగ్ అధికారులు ఎం బుక్ రికార్డు చేయాలని సూచించారు. కళ్యాణపు లోవ రిజర్వాయర్ గేట్లు మరమ్మతులు పూర్తి చేసినప్పటికీ దీనికి సంబంధించి యంబుక్కున ఇరిగేషన్ అధికారులు రికార్డ్ చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇకపై విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని అధికారులను కోరారు.




## సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం : ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంకి చెందిన లబ్ధిదారునకు అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి 'సీఎం రిలీఫ్ ఫండ్' నుండి వచ్చిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కును లబ్ధిదారునకు పాలకొండ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారునకు ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అందజేశారు. పాలకొండ మండలం నవగాం గ్రామానికి చెందిన సత్యం స్వాతికి రూ. 29,348 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు పాల్గొన్నారు.

### మన్యం జిల్లా పట్టణ, ఏరియా ఆసుపత్రిని

## పరిశీలించిన కేంద్ర బృందం





**పార్వతీపురం రూరల్ నవంబర్ 6 మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా పట్టణ పరిధిలోగల ఏరియా ఆసుపత్రిలో రక్త నిల్వ కేంద్రాలు. టీ.బి కేద్రం. డ్రగ్స్ నిల్వ కేంద్రాలను మరియు బాలల సత్వర చికిత్స కేంద్రంలో పరిశీలించి వినికిడి ఉపకరణాలను అందజేశారు. వైద్య సేవలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై కేంద్ర వైద్య బృంద సభ్యులు (సిఆర్ఎమ్ టీమ్)జిల్లాలో పర్యటన చేసి పరిశీలించారు. కామన్ రివ్యూ మిషన్ లో బాగంగా డా.భవానీ సింగ్, అంకుర్ శర్మలతో కూడిన బృంద సభ్యులు గురువారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో తనిఖీలు చేపట్టారు. తొలుత అనంతరం క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు పరిశీలనలో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు ద్వారా ప్రజలకు ఏరీతిన వైద్య సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ పథకాలు ఏ మేరకు చేరువవుతున్నాయో రాష్ట్ర బృంద సభ్యులతో కలిసి పరిశీలన చేశారు. వైద్య అదికారులు, వైద్య సిబ్బంది లతో సమీక్షించి ఆరోగ్య కార్యక్రమాలపై ఉన్న పరిజ్ఞానాన్ని,పని తీరు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రి వివిధ విభాగాలను, ఆవరణ పరిశీలించారు. వైద్య పరికరాల పనితీరు పరిశీలించారు. ఐఈసి గోడ పత్రికల ప్రదర్శన తిలకించారు. టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ అందజేశారు. గ్రామీణ ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై తెలుసుకున్నారు. బతిలి జెడ్.పి హైస్కూల్ సందర్శించి విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై పరిశీలించారు. జిల్లాలో అధిక భాగం గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో కూడిన, భౌగోళిక పరిస్థితులతో కొంతవరకు అవాంతరాలు చోటుచేసుకున్నపటికీ వైద్య సేవలు అందిస్తున్న తీరుపై బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## సుంకి ఘాట్ రోడ్డులో ఒడిస్సా ఆర్టీసీ బస్సు దగ్ధం

**– ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ మాధవరెడ్డి**








**పాచిపెంట, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలో పికోనవలస సుంకి ఘాట్ రోడ్డు మధ్యలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఒడిస్సా ఆర్టీసీ బస్సు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. ఒడిస్సా ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన స్థలాన్ని గురువారం పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాచిపెంట మండలం రోడ్డవలస గ్రామం సమీపంలో గురువారం సుంకి సాలూరు ఘాట్ రోడ్డు లో ఒడిస్సా ఆర్టీసీ బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని అన్నారు. ఒడిస్సా రాష్ట్రానికి సంబంధించిన ఆర్టీసీ బస్సు నెంబరు ఓడి 10 యస్ 67 54 నెంబర్ గల విజయనగరం నుండి ఒడిస్సా రాష్ట్రం కి చెందిన జైపూర్ పట్నానికి పదిమంది ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తుండగా సుంకి సాలూరు ఘాట్ రోడ్డు మధ్యలో సుమారు 7 గంటల 15 నిమిషాలు నుండి 7 30 నిమిషాల మధ్య ఈ బస్సు అగ్ని ప్రమాదానికి గురి కావడంతో ఇంజన్లో లోపం ఉండడంతో డ్రైవర్ బస్సును ఆపి ఇంజిన్ తనిఖీ చేయడంతో దురదృష్టవశాత్తు ఇంజిన్ నుండి మంటలు చెలరేగాయి.

వెంటనే బస్సు డ్రైవరు మరియు కండక్టర్ అప్రమత్తమై ప్రయాణికులను అప్రమత్తం చేసి ప్రయాణికులందరినీ బస్సు నుండి క్రిందకు సురక్షితంగా దింపివేశారని తెలిపారు. బస్సు అగ్ని ప్రమాదానికి గురికావడంతో బస్సు డ్రైవర్ పాచిపెంట పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో పికోనవలస పోలీస్ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ మరియు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వెంటనే సాలూరు అగ్నిమాపక అధికారి మరియు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని బస్సులో చేల రేగుతున్న మంటలను ఆపి వేశారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ప్రాథమిక దర్యాప్తులో బస్సు ఇంజనులో సంభవించిన మంటల వలన ఈ ప్రమాదం సంభవించిందని దీనిపై కేసు నమోదు చేయడమైనదని తెలిపారు. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడం వలన ప్రయాణికులకు ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని ప్రయాణికులు అందరూ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారిని ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ తో పాటు సాలూరు పట్టణ సీఐ బి అప్పలనాయుడు, ఎస్సై కే వెంకట సురేష్, జిల్లా అగ్నిమాపక అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమాలు

**– శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు – అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**





**గరుగుబిల్లి, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హెూమములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తది తర పూజ కార్యక్రమాలు జరిగాయి.

అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త,అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్వీఎల్ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమము లను నిర్వహించారు. అదేవిధంగా ఈహెూమములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.

ఆలయ అర్చకు లుచే శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వ హించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహెూమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతు లకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు. పూజా కార్యక్రమాల్లో పాలకొండ, వీరఘట్టం, పార్వతీపురం, కొమిరి, విశాఖ పట్టణం, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొ న్నారు. ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. గురువారం సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.

## ఐటీడీఏలో నేటి నుండే పీజీఆర్ఎస్.. సోమవారంకి బదులు శుక్రవారం కి మార్పు : ఐటీడీఏ పీఓ

**సీతంపేట, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీతంపేట ఐటిడిఏలో ప్రతీ సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతీ శుక్రవారం నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి 2 గంటల వరకు ఐటీడీఏలోని ఎస్.ఆర్. శంకరన్ మీటింగ్ హాల్లో పీజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీవో తెలిపారు. శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో ఐటిడిఎలో పీజిఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సోమవారం గ్రీవెన్స్‌కు హాజరయ్యే అధికారులందరూ శుక్రవారం జరిగే గ్రీవెన్స్ కూడా యధావిధిగా హాజరుకావాలని పీవో తెలిపారు. కావున సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ సమస్యలపై వినతులు సమర్పించుకోవడానికి ప్రతీ శుక్రవారం జరిగే పీజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా పీవో కోరారు. ప్రతీ సోమవారం కూడా ఐటిడిఏలో గ్రీవెన్స్ యధావిధిగా జరుగుతుందని పీవో పేర్కొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

**– ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్**





**సీతంపేట నవంబర్ 6మేజర్ న్యూస్ :** జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ గురువారం ప్రారంభించారు. ఐటిడిఏ పరిధిలోని మూడు క్లస్టర్ల స్థాయిలో ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. గురువారం సీతంపేట క్లస్టర్ స్థాయి పోటీల ప్రారంభానికి హాజరైన పీవో క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక ఉల్లాసం, మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందని అన్నారు. క్లస్టర్ స్థాయి మరియు ఐటిడిఏ స్థాయిలో గెలుపొంది, రాష్ట్ర స్థాయిలో కూడా ఉన్నతంగా రాణించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, సుపరిండెంట్ అప్పారావు, స్పోర్ట్స్ ఇన్చార్జి జాకబ్, ఇతర పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి, ముగడలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాల ప్రారంభం



**బాడంగి, నవంబర్ 6 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని బాడంగి, ముగడ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను గురువారం మండల వ్యవసాయ అధికారి జి.సూర్య ప్రకాష్ గారు, ప్రజా ప్రతినిధులు కండి రమేష్, దేవరపల్లి శ్రీనివాసరావు, బొబ్బిలి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జి.అప్పల నరసమ్మ,ముగడ వైస్ సర్పంచ్ తెంటు మురళి, చప్ప సూర్యనారాయణ తదితరులతో కలిసి ప్రారంభించారు.బాడంగిలో "ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం", ముగడలో "ముగడ తల్లి నేచురల్ ఫార్మింగ్ బయో ఇన్‌పుట్ సెంటర్"లను ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు బయో ఇన్‌పుట్లు, కషాయాల తయారీకి కావలసిన పదార్థాలు, సాంకేతిక సహాయం అందుబాటులో ఉంటుందని ఎం.ఎ.ఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఫ్.ఎం.టి.వై.ఈశ్వరరావు, ఎల్-టు వై. సత్యనారాయణ, వి.ఏ.ఏ. రాము, ఐ.సి.ఆర్.పి.లు గౌరమ్మ, రామలక్ష్మి, పూర్ణ, భారతి, లీడ్ ఫార్మర్ ధనలక్ష్మి, టి.క్రిష్ణ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగకరమైన పనులపై దృష్టి సారించాలి

**- ఎంపీడీవో ఎస్.రామకృష్ణ**



**బాడంగి, నవంబర్ 6 (మేజర్ న్యూస్) :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రైతులకు ఉపయోగపడే పనులు ప్రాధాన్యంగా చేపట్టాలనిసూచించారు.మండలంలో 338 ఫార్మ్ పాండ్స్ (పంటసంజీవిని), 864 కంపోస్ట్ పిట్స్, 168 సోక్ పిట్స్, 55 ఎకరాల పండ్ల తోటలు, 32 మినీ గోకులాలు, అలాగే బౌండరీ మరియు రింగ్ ట్రెంచ్ వర్క్స్ వంటి పనులు చేయించాలని తెలిపారు. ఇంకా అవసరమైన పనులను గుర్తించి రైతులకు మేలు చేకూరే విధంగా అమలు చేయాలని సూచించారు.100 రోజుల పని హామీ పథకంలో సగటు దినసరి వేతనం రూ.307 రావడానికి తగిన విధంగా పనులు నిర్వహించాలన్నారు. పని ప్రదేశాల్లో జరిగే ఫోటోలు రోజుకు రెండు సార్లు FAS మరియు TAS లకు పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కె.సాయిరాం మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్తిగా ధ్వంసమైపోయిన పారాది కాజు-వే రహదారి

**- రాకపోకలకు ఆటంకం - భారీ వాహనాలకు తప్పని అగచాట్లు**





**బొబ్బిలి, నవంబర్ 06, మేజర్ న్యూస్ :** ఇటీవల వచ్చిన "మోంథా తుఫాన్" కారణంగా పారాది కాజల్ వే రహదారి ధ్వంసం అయిన విషయం తెలిసిందే. తుఫాన్ వలన వరదలు ఉధృతంగా రావడంతో,పారాది వేగావతి నదిపై తాత్కాలికంగా నిర్మించిన కాజు-వే నీట మునిగిపోవడంతో, పూర్తిగా ధ్వంసం అయింది.10 రోజులుగా రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.భారీ వాహనాలను దారిమళ్లిస్తూ పోలీసు వారు విధులు నిర్వహిస్తున్నారు. రోడ్డును మరలా పునరుద్దించాలంటే ఇంచుమించు 15 లక్షలు వరకు ఖర్చు అవుతుందని అంచనా!.

ఇప్పటికే 7,8 సార్లు గతంలో మరమ్మతులు చేసి, వాహనాలను పంపించడం జరిగింది.అధికారులు ఈ విషయంపై ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడవలసిందే. కాజ్ వే పై త్వరలో నిర్ణయం తీసుకోవాలి, లేదంటే భారీ వాహనాలు కు ఇబ్బందులు తప్పవు.

# షిరిడి సాయి సన్నిధికి భక్తుల తాకిడి





**పూసపాటిరేగ, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలోని కందివలస సమీపంలో ఉన్న మహిమాన్విత షిరిడి సాయి సన్నిధికి భక్తులు గురువారం పోటెత్తారు. కార్తీక మాసం కావడంతో పాటు గురువారం కూడా కలిసి రావడంతో ఉదయం వేకువ జాము నుంచే కాలయానికి క్యూ కట్టారు. విచ్చేసిన భక్తులకు సాయి గురువు బొడ్డు విజయరామయ్య ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు జరిగాయి. ఉదయం కాకడ హారతో ప్రారంభమైన ప్రత్యేక పూజలు, సాయినాధునికి పంచామృత అభిషేకాలు, సాయి జీవిత చరిత్ర కు సంబంధించిన మహిమలను భక్తులకు వివరించారు. అంతకుముందు శిరిడి సాయిబాబా కు మీద పుష్పాలతో అలంకరించగా, విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## మన డబ్బు మన లెక్కలపై శిక్షణ : వెలుగు ఏపీఎం రాజశేఖర్ రావు

**మెరకముడిదాం నవంబరు 6 మేజర్ న్యూస్ :** మండల వెలుగు కార్యాలయంలో మండల సమైక్య ఆద్వర్యంలో పొదుపు సంఘాలకు "మన డబ్బు, మన లెక్కలు" అనే కాన్సెప్ట్‌తో గురు, శుక్రవారం రెండు రోజులు శిక్షణా కార్యక్రమం ఇస్తున్నట్లు ఏపీఎం ఎంవి రాజశేఖర్ రావు తెలియ జేశారు. కార్యక్రమంలో భాగంగా రెండు బ్యాచ్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు గురువారం మొదటి బ్యాచ్‌లో 81 మంది ఈ నారీమణులకు శిక్షణా కార్యక్రమం మండల సమాఖ్య అధ్యక్షులు తాడేల స్వాతి ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. మండలంలో గల1553 స్వయం సంఘాలకులలో 10 సంఘాలకు ఒకరు చొప్పున ఈ నారీ మణులులను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరు శిక్షణా అనంతరం గ్రామ సంఘాల్లో ఉన్న స్వయం సహాయక సంఘాలు సభ్యులకు సంఘం యొక్క లావాదేవీలపై "మన డబ్బు




బి.మన లెక్కలు"లో అవగాహన కల్పించాలని ఏపీయం రాజశేఖర్ సూచిం చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీసీలు కోటేశ్వర రావు, శాంతారావు, సత్యనారాయణ, వెంకట రమణ,సూర్యారావులు, విఓఏలు హాజరయ్యారు.

## మూత పడిన పెట్రోల్ బంక్‌ను పరిశీలించిన బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, నవంబర్ 06, మేజర్ న్యూస్ :** బొబ్బిలి హిందుస్థాన్ పెట్రోలియం బంకును గురువారం బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు పరిశీలించారు. గత ఆరు నెలలుగా మూతపడిన పెట్రోల్ బంకును నిర్వాహకులు వినియోగదారులకు పెట్రోలియం డీజిల్ అమ్మకాలు చేయకపోవడం బంక ఆవరణలో ఆటోలు కార్లు తో నిండి ఉండడంతో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే బంక్ నిర్వహణ చేపట్టాలని లేనియెడల వేరొకరికి అప్పగించాలని యాజమాన్యాన్ని కోరారు. బంకులో పెట్రోలియం కార్పొరేషన్ కి చెందిన 900 లీటర్లు చొప్పున పెట్రోలియం, డీజిల్ నిల్వలు ఉండాలని కానీ నిబంధనలకు విరుద్ధంగా పెట్రోలియం 400 లీటర్లు, డీజిల్ 400 లీటర్లు ఉందని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వెంట తహశీల్దార్ ఎం.శ్రీను, సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొల్లి రామ్ కుమార్‌లు ఉన్నారు. చాలా పెట్రోల్ బంక్‌లో డెనిసిటీ చాలా తగ్గువుగా ఉన్నాయి. సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.

# అన్నదాన వితరణకు కోట్ల ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలోని కందివలసలో కొలువై ఉన్న మహిమాన్విత శిరిడీసాయి క్షేత్రానికి వచ్చే భక్తుల అన్నదాన కార్యక్రమం నిమిత్తం జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు నిత్యవసర వస్తువులను గురువారం అందజేశారు. ప్రతి ఏటా గురు పౌర్ణమి పర్వదినోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నలుమూలల వచ్చే భక్తుల అన్న వితరణ కార్యక్రమనికి కోట్ల రఘు లక్ష రూపాయలను అందజేస్తుండగా, ప్రతి నెల కంది వలసలో మహిమాన్విత శిరిడి సాయి దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమానికి అయ్యే నిత్యవసర వస్తువులను కోట్ల రఘు భరిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా గురువారం షిరిడి సాయి క్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిత్యవసర వస్తువులను సమకూర్చడమే కాకుండా సాయి గ్రూప్ విజయరామయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా కోట్ల రఘు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు, సాయి రుత్వికులు, భక్తులు పాల్గొన్నారు.

# టార్గెట్ రీచ్ కావాలి : ఏపీడీ చంద్ర కుమారి

**– ఏపీఓ ఈసిలకు ఉపాధి పనులపై దిశా నిర్దేశం – సాంకేతిక సహాయకులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**



**మెరకముడిదాం నవంబరు 6 మేజర్ న్యూస్ :** మండలంలో ఉపాధి హామీ పథకం కింద వేతన దారులతో చేపడుతున్న పనులను త్వరితగతిన చేపట్టాలని రాజాం క్లస్టర్ ఏపిడీ పి.చంద్ర కుమారి మండల ఉపాధి హామీ అధికారులకు టార్గెట్ లు ఫిక్స్ చేసారు. మెరకముడిదాం మండల ఉపాధి హామీ కార్యాలయంలో మండల ఉపాధి హామీ పథకం అధికారులు ఏపీఓ, ఈసి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులతో ఏపీడీ పి.చంద్ర కుమారి గురువారం సమావేశం నిర్వహించారు. దశాబ్ద కాలం తరువాత రెగ్యులర్ ఏపీడి మండల ఉపాధి కార్యాలయంలో సమావేశం నిర్వహించడం ఉపాధి అధికారుల్లో కొత్త అలజడి మొదలయింది. అందులోనూ, ఎన్నడూ లేని విధంగా ఎపిడి, పనులు అమల్లో టార్గెట్‌లు పిక్స్ చేయడం ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. తక్షణమే కూలీలకు, కంపోస్ట్ పిట్‌లు, ఫారం ఫాండ్స్ లు, ఎన్నమార్ వర్కు పనులను నిర్దేశిస్తూ, ఆదేశాలు జారీచేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సాంకేతిక సహాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంతవరకూ, ఆడుతూ, పాడుతూ ఉద్యోగ విధులు నిర్వహించిన సాంకేతిక సహాయకుల ప్రస్తుత పరిస్థితిలు చూస్తుంటే, ఇంతవరకూ ఒక లెక్క, ఇకపై మరో లెక్కలా తయారైంది. ఎపిడి పనులు టార్గెట్ తో ఖంగుతిన్న సాంకేతిక, క్షేత్ర సహాయకులు గుండెల్లో గుబులు బయలు దేరింది. ఈ టైమ్ లో పనులు పెట్టడం శ్రేయస్కరం కాదని, అది అయ్యేపని పని కాదంటూ, లోలోన గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ విషయం అధికారులకు చెప్పలేక, పనులు పెట్టలేక డోలాయ మానం లో పడ్డారు. ఈ సమావేశం లోమండల ఉపాధి హామీ ప్రోగ్రామింగ్ అధికారి గొర్లె.భాస్కర రావు, ఏపీఓ కామేశ్వర రావు, ఈసీ నరేంద్ర కుమార్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

**ఈ సీజన్‌లో పనులు ప్రారంభం కష్టం :** ముమ్మరంగా వరిపంట కోతలు జరుగుతున్న దృశ్యా, ఇప్పుడు ఉపాధి పనులు చేపట్టడం సాధ్యం కాదని, సాంకేతిక, క్షేత్ర సహాయకుల్లో మనసులో మాట గా ఉంది. అయితే ఈ విషయం తమ పై అధికారులకు చెప్ప లేక, మింగ లేక ఊగిసలాట ధోరణిలో ఉన్నారు .వేచి చూసే ధోరణి అవలంబిస్తూ, అధికారులు నుంచి వత్తిడి కనక వస్తే, దొంగ మస్తర్ల వేసి అధికారులు ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేసేందుకు మార్గాలను వెతుకుతున్నట్లు తెలిసింది.

# ఇంకా ఏమి మిగులున్నాయ్..

**– విఎంఆర్డిఏ అధికారులను హెచ్చరించిన రైతులు**

**– మా భూముల మీదకొస్తే ఊరుకునేది లేదు**

**– గూడెపువలస రైతులు ఆవేదన**



**భోగాపురం, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో ఇంకా ఏం భూములు మిగిలున్నాయని.. ఇప్పటికే మా రెవిన్యూ పరిధిలో ఉన్న భూములన్నీ విమానాశ్రయానికి తీసుకున్నారని ఇక ఉన్న కొద్ది భూములను కూడా లాక్కు వెళ్లిపోతే మేమేలా బ్రతకాలని గుడిపువలస, చాకివలస, ముగడపేట గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం భోగాపురం మండలం గూడెపువలస, చాకివలస రెవెన్యూకి సంబంధించి ముందుగా గుర్తించిన సర్వే నెంబర్ల స్థలాలను పరిశీలించేందుకు విఎంఆర్డిఏ సర్వే అసిస్టెంట్ ఖాజా బాబా, వీఆర్వో వాగ్దేవితో కలిసి విచ్చేశారు. ముందుగా సంబంధిత రైతులకు ఇచ్చిన సమాచారం మేరకు వారితో ఆయా అధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన గ్రామ సర్పంచ్ మట్ట. అయ్యప్పరెడ్డి జోక్యం చేసుకొని అభివృద్ధి పేరుతో విమానాశ్రయానికి మాభూములను తీసుకున్నారని, ఇప్పటికీ కొందరి రైతులకు పరిహారం పడలేదన్నారు.

దానికి సంబంధించి కొందరి రైతులు మీద పదుల సంఖ్యలో కేసులు పెట్టి వేధింపులకు గురిచేసారన్నారు. దయుంచి మా ప్రాంతంలో ఇకపై ఒక్క సెంటు భూమి కూడా ఇచ్చేది లేదని, వేరే ప్రాంతం లో ఎక్కడైనా ఉంటే చూసి తీసుకోమని వారికి బదులిచ్చారు. ఈ నేపథ్యంలో రైతులంతా మా భూములు తీసుకొని మాకు అన్యాయం చేసే మార్గాలను ఆలోచించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొల్లి రామ్మూర్తి, రైతులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం తాగునీరుపై ప్రత్యేక చొరవ తీసుకోండి



**– అధికార సిబ్బందికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దిశా నిర్దేశం**

**పూసపాటి రేగ, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో పేరకపోయిన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే తన ముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని కనిమెల్ల పంచాయితీలో మన ఎమ్మెల్యే తో మన ప్రజల సమస్యలు అనే కార్యక్రమం పై ఎమ్మెల్యే అధికార యంత్రాంగం తో కలిసి గురువారం సాయంత్రం పర్యటించారు. ముఖ్యంగా పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతో పాటు తాగునీటి సమస్య అధికంగా ఉండడం పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. జలజీవన్ మిషన్ 11 లో కుళాయిలు వేసినప్పటికీ నీటి సరఫరా జరగడంలేదని, అదేవిధంగా పెరిగే జనాభాకు అనుగుణంగా హతనపు వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. కనుమెల్ల పంచాయితీ పరిధిలో తల్లికి వందనం 11 కింద 18 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తించలేదని, తామందరం అర్హులమైనప్పటికీ పథకం రాకపోవడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వగా, గ్రామాల్లో కొంతమందికి పింఛన్లు అర్హులమైనప్పటికీ రాలేదు అంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. పంచాయతీలో పలు సిసి రోడ్లు వర్షాలకు బాగా దెబ్బతిన్నా యని, వాటి స్థానంలో కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు ఎమ్మెల్యే వద్ద మొర పెట్టుకోగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరయ్యాలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు కామవరం వద్ద ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు సూర్య నారాయణ మూర్తి రాజుతో పాటు పలువురు కూటమి నాయకులు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, పతివాడ శ్రీనివాసరావు, బాసి దుర్గ, సూర్యనారాయణ మూర్తి రాజు, రమేష్, అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ పోస్టల్ కబడ్డీ జట్టు కోచ్‌గా శ్రీనివాస్



**నెల్లిమర్ల, నవంబరు6, మేజర్ న్యూస్ :** హర్యానా రాష్ట్రం కురుక్షేత్రంలో నవంబర్ 10 నుంచు 14వ తేదీ వరకూ నిర్వహించనున్న 36వ ఆలిండియా పోస్టల్ కబడ్డీ టోర్నమెంట్‌కి ఏపీ కబడ్డీ జట్టుకి కోచ్‌గా విజయనగరం హెడ్ పోస్టాఫీసులో పని చేస్తున్న శ్రీనివాసరావు నీయమితులయ్యారు. శ్రీనివాస్ రావుకి 1997లో క్రీడా కోటాలో పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం లభించింది. కబడ్డీ క్రీడాకారుడిగా పలు జాతీయ స్థాయి పోటీలో పాల్గొని జట్టు విజయంలో కీలక భూమిక పోసించారు. పలుమార్లు ఆంధ్ర ప్రదేశ్ జట్టుకి కెప్టెన్‌గా వ్యవహరించి జట్టుని విజయపథంలో నడిపించి పలు బహుమతులు సాధించి పెట్టారు. శ్రీనివాసరావుని కోచ్‌గా నిమించడం పట్ల విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రమణ రావు, సుందర నాయుడు పోస్టుమాస్టర్ శాస్త్రి, జిల్లా కబడ్డీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కార్యదర్శి సూరిబాబు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 8న సెంచూరియన్‌లో 'రైతు సమ్మెళనం'

**– మంత్రులు అచ్చింనాయుడు, శ్రీనివాస్ రాక**



**నెల్లిమర్ల, నవంబరు 6, మేజర్ న్యూస్ :** ఈ నెల 8 న సెంచూరియన్ విశ్వ విద్యాలయం లో 'రైతు సమ్మెళనం' నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కె.అచ్చ నాయుడు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు కె.అప్పలనాయుడు, గౌరవ అతిధులుగా ఎమ్మెల్యేలు అధితి గజపతి రాజు, లోకం నాగ మాధవి, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి పాల్గొంటున్నారని వివరించారు. ఈ సందర్బంగా రైతులకు సంబంధించి వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనలు, శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలు, ఉత్పత్తుల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**బాడంగి, నవంబర్ 6(మేజర్ న్యూస్) :** నేడు శుక్రవారం (07-11-25) మండలంలోని గజరాయనివలస 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గజరాయనివలస, కామనవలస, గొల్లాది, బాడంగి, ముగడ, కోడ్లీ, ఎరుకుల పాకలు, పెద్దపల్లి, తెంటువలస, వీరసాగరం, డొంకినవలస, పిన్నవలస, కోడూరు, అచియ్యపేట, గొల్లలపేట, ఏజీ పేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడనుందనిసబ్‌స్టేషన్‌లో సీటీ (కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్స్) ఏర్పాట్ల పనుల నిమిత్తం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని బొబ్బిలి ఎలక్ట్రికల్ ఇంజనీర్ బి.రఘు తెలిపారు.

# మూలన పడిన వాటర్ ప్యూరిఫైయర్ దాతృత్వం చాటుకున్న మాజీ సైనికుడు



**గుర్ల నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మూలన పడిన వాటర్ ప్యూరిఫైయర్ గ్రామానికి చెందిన మాజీ సైనికుడు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కెల్ల జిల్లా పరిషత్ పాఠశాలలో గత కొంతకాలంగా వాటర్ ప్యూరిపికేషన్ మరమత్తులు గురి కావడంత నిరుపయోగంగా ఉంది. విద్యార్థులు త్రాగునీరుకు అవస్థలు పడేవారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి సారిక అప్పారావు తన సొంత నిధులు వెచ్చించి వాటర్ ప్యూరిపికేశన్ ను వినియోగంలోకి తీసుకొచ్చారు.విద్యార్థులకు తాగు నీరు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఆయన వాటర్ ప్యూరిఫికేషన్‌ను గురువారం ప్రారంభించారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేత, వార్డు మెంబర్ కెల్ల సురేష్, గురులింగం, ప్రధానోపాధ్యాయురాలు లీలావతి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్షేత్ర సహాయకులు మండల కమిటీ నియామకం



**తెర్లాం, నవంబరు 6 మేజర్ న్యూస్ :** క్షేత్ర సహాయకులు మండల కమిటీ నియామక ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల అధ్యక్షునిగా కరణం లవణ కుమార్, ప్రధాన కార్యదర్శి వావిలపల్లి తిరుపతి ఉపాధ్యక్షులు గేదెల లక్ష్మణ రావు కోశాధికారి నక్కా నీలవేణి కార్యదర్శిగా మర్రాపు ఆదినారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ : జి. మనోహర్ నాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో మండలంలో గల క్షేత్ర సహాయకులు అందరూ హాజరయ్యారు.

## రగ్బీ పోటీల్లో రాష్ట్రస్థాయికి రావాడ విద్యార్థులు



**భోగాపురం, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** రగ్బీ క్రీడలో రాష్ట్ర స్థాయిలో మెరిసేందుకు రావాడ విద్యార్థులు సిద్ధమ య్యారు. ఇటీవల విజయవాడ, గన్నవరంలో నిర్వహించిన అండర్ 19, అండర్ 17, అండర్ 14 విభాగాల్లో రగ్బీ క్రీడలో బాలురు, బాలికల విభాగం నుండి 5గురు విద్యా ర్థులు భోగాపురం మండలం రావాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు ఎంఎ సూర్యనారాయణ తెలిపారు. వీరిలో బి. దిలీప్ కుమార్ (రగ్బీ అండర్ 19) 9తరగతి, డి.జస్వంత్(రగ్బీ అండర్ 17) 10వ తరగతి, పి. సత్యవతి (రగ్బీ అండర్ 17) 10 వ తరగతి, కె. హేమంత్ కుమార్ (రగ్బీ అండర్ 14) 9వ తరగతి, సి.హెచ్. హేమలత (రగ్బీ అండర్ 14) 8 వ తరగతి రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ క్రీడలో ప్రత్యేక తర్ఫీదు ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సూర్యనారాయణను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## రబీ డ్రై షోయింగ్ ద్వారా భూమికి సారవంతం



**బొబ్బిలి, నవంబర్ 06, మేజర్ న్యూస్ :** రబీ డ్రై షోయింగ్ వేయడం ద్వారా భూమికి సారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. బొబ్బిలి మండలం పారాది గ్రామంలో సామూహికంగా రబీ డ్రై షోయింగ్ పద్ధతి గురించి విజయనగరం రీజనల్ టీం ప్రకాష్ ఇప్పుడు అపరాలలో బెండ చిక్కుడు గోంగూర సజ్జలు తోటకూర కట్టి జనుము బ్యాచ్లగా వేచుకోవాలి. దీనివలన ఏక పంట కాకుండా బహుళ పంటలు వేయడం వల్ల భూమికి సారం అందుతుంది మరియు 30 రోజులకు తోటకూర గోంగూర పంట వస్తుంది. 50 రోజులకు బెండ చిక్కుడు వస్తుంది అపరాలు తీసిన తర్వాత కట్టజనుము 100 రోజులకు వస్తుంది. ఈ విధంగా వేయడం వల్ల భూమికి సారం అందుతుంది. రైతుకి ఒక పంట కాకుండా అధిక పంటలు ఆదాయం కూడా వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా అడిషనల్ డిపిఎం మాస్టర్ ట్రైనర్ శ్రీను ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకర్రావు ఐసిఆర్పీలు సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివునికి జ్వాలా తోరణం హారతి సమర్పణ



**లక్కవరపుకోట నవంబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన పురస్కరించుకొని బుధవారం రాత్రి నిర్వహించిన పౌర్ణమి వేడుకల్లో భాగంగా పలు గ్రామాల్లో గల శివాలయాల్లో మహా శివునికి జ్వాలా తోరణం హారతి సమర్పణ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం వెల్లి గౌరవంపేట గౌరీ విశ్వేశ్వర శ ఆలయంలో అలాగే రంగారాయపురంలోగల ఉమా రామలింగేశ్వర ఆలయంలో మహా శివునికి ప్రత్యేక పూజలును అభిషేఖాలను నిర్వహించి హారతి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తితో చేసిన శివనామస్మరణతో శివాలయాలన్ని మార్మోగాయి కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతినిత్యం మహాసేవునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్టు ఆయా శివాలయాల పూజారులు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు కార్తీక మాసం మొత్తం కార్తీక దీపారాధన మహా శివుని కీ పూజలు చేస్తే శివ కృప లభిస్తుంది అని భక్తుల నమ్మకం

# రుణాలు తిరిగి చెల్లించకపోతే చర్యలు తప్పవ్ : కిమిడి



**చీపురుపల్లి నవంబర్ 6 మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రుణాలు పొందిన వారు రుణాలు సకాలంలో చెల్లించకపోతే ఎంతటివారైన ఉపేక్షించమని చట్టపరమైన చర్యలు తప్పవని డీసీసీబి చైర్మన్ కిమిడి నాగార్జున స్పష్టం చేశారు. స్థానిక డీసీసీబి లో గురువారం ఒక్కరోజే సుమారు రూ. 25 లక్షలు డిపాజిట్ చేసిన ఖాతాదారులను ఆయన అభినందించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఒకే కుటుంబంలో బినామీ పేర్లతో సుమారు రూ. 100 కోట్ల మేర రుణాలు పొందిన వారున్నారని, ఇలా బకాయి పడ్డ వారికి ఇప్పటికే మూడు నోటీసులు ఇచ్చామని చెప్పారు. రుణాల వసూళ్లకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సకాలంలో రుణాలు చెల్లించకపోతే వడ్డీల భారం పెరుగుతుందని గుర్తు చేశారు. సుమారు 600 మంది ఖాతాదారులకు రుణాల వసూళ్ల నిమిత్తం మూడు నోటీసులు ఇచ్చినట్టు వివరించారు. చైర్మన్ బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల కాలంలో రూ.23 కోట్ల డిపాజిట్లు సేకరించినట్టు చెప్పారు. ఇందులో మూడు నుంచి మూడున్నర కోట్ల రూపాయిలు ఉపాధ్యాయులనుంచే సేకరించమన్నారు. బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, వ్యాపారస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రుణాలు సకాలంలో చెల్లించిన, డిపాజిట్లు పెంచిన అది రైతంగానికి ఎంతో సహకరించినట్టవుతుందన్నారు. ప్రైవేట్ బ్యాంకులకంటే తమ బ్యాంకు అన్ని విధాలా సురక్షితమని, ఖాతాదారులకు అన్ని విధాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం.కల్పన, మహంతి వేణు, పిఎసిఎస్ అధ్యక్షులతోపాటు డిపాజిట్ దార్లు మామిడి దివ్య, మహంతి లక్ష్మి, టిఎస్ఎన్.మాలతి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి కుట్రలను తిప్పికొట్టాలి-ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకోవాలి



**గుర్ల,నవంబర్6 మేజర్ న్యూస్ :** కూటమి కుట్రలను తిప్పికొట్టి ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకోవాలని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి రాజాం నియోజకవర్గం ఇంచార్జ్ కెవి సూర్యనారాయణ రాజు (పులి రాజు) కోరారు. గురువారం మండలంలోని కొండగంట్రేడు,ముద్దాడ పేట పకీరు కిట్టలి గ్రామాలలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కరపత్రాలను పంచిపెట్టారు.ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో 17ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకు వచ్చిందని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడానికి కుట్రలు పన్నుతుందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వలన పేద విద్యార్థులకు విద్య వైద్యం అందనంత దూరమవుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి16నెలల్లోనే పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు.కోటి సంతకాల సేకరించి ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు,శీర అప్పలనాయుడు, బెల్లాన బంగారు నాయుడు,తోట తిరుపతిరావు, జమ్ము స్వామి నాయుడు, కెంగువ మధుసూదనరావు,బొల్ల మణి,రాగోలు రామకృష్ణ, ఆయా గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కూలీలు.. ఉసూరుమంటున్న రైతులు..




**తెర్లాం, నవంబరు 6, మేజర్ న్యూస్ :** పనులు లేక వలసలకు పోతున్న కూలీల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం అమలు జరుగుతున్న విషయం తెలిసిందే.. ఆ పనులు కూలీలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి అన్న విషయం కూడా విదితమే..అయితే ప్రస్తుత తరుణంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వరికోతలు మొదలయ్యాయి. రైతులు పొలం పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. వరి కోతల కోసం కూలీలలకోసం వెదు కులాడున్న సమయం. ఈ పరిస్థితుల్లో రైతులు కూలీలకోసం గ్రామాల్లో ఉన్న ఎస్.సి. బి.సి. కులాలకు ఉపాధి పనులు చేయించాలని సంబంధిత క్షేత్ర సహాయకులు ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేనుసారం కూలీలు ఉపాధి పనులు కు వెళుతున్న సమయంలో రైతులకు కూలీలు దొరకక ఏంచేయాలో దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలాల్లో ఎస్.సి. ఎస్.టి కూలీలు సుమారు వందల సంఖ్యలలో ఉన్నారు. వారిని రైతులు పొలం పనులకు పిలిస్తే మేం రాలేమని అంటున్నారని రైతులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి ముమ్మరంగా వ్యవసాయ పనులు జరుగుతున్న సమయంలో ఉపాధి పనులు జరిపించడం ఎంతవరకు సమంజసమని కొంత మంది రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు నెలలు ఉపాధి పనులు జరిపించకుండా చూడాలని జనవరి 2026 నుంచి పనులు జరిపించే విధంగా చూడాలని మండల రైతులు కోరుతున్నారు. మరి. ఈ రైతుల మొర అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోనుందో.. వేచి చూడాల్సిందే..మరి..!

## కూటమిది అభివృద్ధి, సంక్షేమ పాలన.. జగన్ ది విధ్వంసకర పాలన



**చీపురుపల్లి నవంబర్ 6 మేజర్ న్యూస్ :** గత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ ది విధ్వంసకర పాలన కొనసాగితే కూటమిది అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన కొనసాగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. మేజర్ పంచాయతీ పరిధి జి అగ్రహారంలో రూ.9 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో ఏర్పాటు చేస్తున్న రహదారి పనులకు శంఖుస్థాపన గురువారం చేశారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మితమవుతున్న అన్నా క్యాంటిన్ పనులను తహసీల్దార్ డి ధర్మరాజు తో కలసి పరిశీలించారు. మండలంలోని రావివలస పంచాయతీ గురానపేట ప్రభుత్వ పాఠశాలలో రూ.13.5 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సారధ్యంలో నాణ్యమైన విద్యే లక్ష్యంగా ప్రతి పేద విద్యార్థికి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పనిచేస్తుందని పేర్కొన్నారు. అదనపు తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి, విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ముక్తకంఠంతో అభినందిస్తున్నారని చెప్పారు. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయనతో జనసేన నాయకుడు వి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆరతి సాహు, మణికంఠ, సబ్బి సోనియా, సర్పంచ్ సారిక మోహన్, మహంతి అప్పలనాయుడు, అలమండ నర్సింహామూర్తి, గుసిడి రమణ ఉన్నారు.

# 14నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**– గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు వెల్లడి – వారోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాల నిర్వహణ**

**– గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతానికి చర్యలు**



**గరుగుబిల్లి ,నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వ హించ నున్నామని శాఖా గ్రంధా లయం నిర్వాహకులు నల్ల మధు సూదనరావు వెల్లడించారు. ఈ మేరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.

14వ తేదీన గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభము మరియు బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నా రు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నామని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు వెల్లడించారు. అదే విధంగా 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణ తదితరులను స్మరిం చుట, తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వక్తృ త్వం పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

17వ తేదీన కవి సమ్మేళనాలు, సెమినార్ లు తదితర కార్యక్రమాల ను నిర్వహించడం జరుగుతుంద న్నారు. 18వ తేదీన పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, క్విజ్, మరియు క్రీడల పోటీలు జరుగుతాయన్నారు. 19వ తేదీన మహిళా దినోత్సవంను నిర్వహించ నున్నామని పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా 20వ తేదీన డిజిటల్ గ్రంథాల యాలపై విద్యార్థులకు అవగాహన, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరుగుతుందని మధు సూదనరావు వెల్లడించారు.

# మహిళల రక్షణ కోసం శక్తి యాప్

**శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు వెల్లడి**

**శక్తి యాప్ వినియోగంపై విద్యా ర్థులకు అవగాహన**

**హెచ్‌సి గురుమూర్తి, ఉమెన్ పీసీలు రామలక్ష్మి, పద్మ**



**గరుగుబిల్లి, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను రూపొందించడం జరిగిందని ఈ మేరకు ప్రతి ఒక్క విద్యార్థిని శక్తి యాప్ ను మొబైల్ ఫోన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీను వాసరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరిటెం డెంట్ ఎస్‌వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి అంకితా సురాన సూచనలు మేరకు గురువారం మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు మాట్లా డుతూ శక్తి యాప్ లో ఉన్న 11 ఫ్యూచర్స్ పై విద్యార్థులు అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణ చట్టం, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, పోక్సో యాక్ట్, బాల్యవివా హాలు, ఆన్ లైన్ మోసాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సైబర్ నేరాలు జరిగి తే తక్షణమే 1930 నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఉద్దవోలు గురుమూర్తి, ఉమెన్ పీసీలు రామ లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అనసభద్రలో మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమం






**యర్రసామంత వలస విద్యార్థులతో సహా పంతి భోజనం**

**మక్కువ, నవంబర్ 6, (మేజర్ న్యూస్) :** మండలంలో అనసభద్ర గ్రామంలో గురువారం మా ఊరికి మలేరియా వచ్చింది. అనే కార్యక్రమము ఎం.పి.డి.ఓ. ఎన్. అర్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా గ్రామంలో ముందుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియా నివారణపై ప్రజలకు పలు సూచనలు చేశారు. దోమలు మురుగు నీట్లో నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ బాల్స్ విడిచిపెట్టడం, కాలువలో బ్లీచింగ్ చల్లడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య విషయములో జాగ్రత్తగా పాటించాలని అక్కడ ప్రజలకు సూచించారు. మండలంలో యర్ర సామంత వలసలో గల జిటి డబ్ల్యూ హెచ్‌తో గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో, ఎన్ అర్జున్ రావు తనిఖీ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ విద్యార్థులతో కలిసి సహ పంతి భోజనం చేశారు. అనసభద్రలో జరిగిన కార్యక్రమంలో డిఎల్ పిఓ, ఎం నాగభూషణరావు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ,ఎన్ ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ ,ఎం సూర్యనారాయణ, వైద్యాధికారి, పంచాయితీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కె.వెంకటాపురం గ్రామంలో పొలంబడి




**సీతానగరం, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండలం కె.వెంకటాపురం గ్రామంలో గ్యాప్ పొలంబడి మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సేంద్రియ సాగు చేస్తున్న 12మంది రైతులు నుండి మూడు వరి రకాలు మైసూరు మల్లిగే రకం, ఎం టి యు 1064 వరి రకం, ఆర్ జి ఎల్ 2537 రకాలు ఒక్కోటి 3 కేజీలు నమూనా పరీక్ష కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ గుంటూరు వారికీ పంపడం జరిగింది పరీక్ష అనంతరం పాస్ అయ్యిన నమోనాలకు స్కోప్ సర్టిఫికెట్ జారీ చెయ్యడం జరుగుతుంది తద్వారా రైతులు ఈ సేంద్రియ ధాన్యన్ని ఎక్కువ ధరలకు అమ్మకాలు జరపడానికి వీలు కలగాడమే కాకుండా ఎక్స్పోర్ట్ చెయ్యడానికి వెసులుబాటు కల్గుతుంది తద్వారా నికర ఆదాయం పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాప్ పొలం బడి రైతులు, వివిలు రమణ, డిస్ట్రిక్ట్ ఎక్స్‌ట్రనల్ ఇవాల్యుయేటర్ శ్రీహరి పాల్గొన్నారు.

# భవన కార్మికులకు పనులు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి

**– భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు**



**సీతానగరం, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాయిపల్లి రాము ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మండల కార్యదర్శి తోలాపు రమేష్ మాట్లాడుతూ మండలంలో సుమారు భవన నిర్మాణ రంగంపై ఆధారపడుతూ తాపీ మేస్త్రి, కార్పెంటర్, ఎలక్ట్రీషన్, ప్లంబర్, రాడ్ బెండర్, పెయింటర్, వీరితోపాటు హెల్పర్లు, మహిళా కార్మికులు సుమారు 600 మంది వరకు భవన రంగంలో పనిచేస్తున్నారు, గత ప్రభుత్వం కన్నా కొత్త ప్రభుత్వం మేలు చేస్తుందని ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపిస్తే నేడు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, భవన కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టవలసిన నిధులను ఇతర పథకాలకు దారి మళ్ళిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టు నందు వలన గతంలో వ్యవసాయ కార్మికులు గా ఉన్న మేము ప్రత్యామ్నాయంగా భవన నిర్మాణ పనులు లోకి వచ్చాము, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విధానాల వలన పూర్తిగా పనులు కోల్పోతున్నామని, వలసలు పోదామంటే అక్కడ కూడా పోటీ ఎక్కువగా ఉందని ఉన్న ఊరిలో బతకలేకభార్య, పిల్లల్ని, పస్తులతో ఉంచలేక సతమతమవుతున్నామని, కార్మికుల సంక్షేమ నిధి నుంచి కొంత నిధిని నిరుద్యోగ భృతి/ కరువుభత్యం కింద నమోదైన ప్రతి కార్మికుడికి చెల్లించాలని లేనియెడల భవిష్యత్తులో యావత్ కార్మిక వర్గాన్ని సంఘటితపరిచి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శనపతి క్రిష్ణ, ,రంకిరెడ్డి శంకర్రావులు పాల్గొన్నారు.

## విద్యా ప్రగతిలో గిరిజన విద్యార్థుల విద్యాభికి కృషి చేయండి

**– ఉపాధ్యాయులకు హితవు : ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్**



**సీతంపేట, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** గిరిజన విద్యా ప్రగతిలో భాగంగా గిరిజన విద్యార్థుల విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ హితవు పలికారు. గురువారం స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల లో విద్యా ప్రగతిపై సమావేశం నిర్వహించారు. సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలోని అన్ని గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో విద్యార్థుల అభ్యసనా స్థాయిలను మెరుగు పరుచుట కొరకు మరియు అందరు విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించాలనే దృష్టితో విద్యా ప్రగతి కార్యక్రమం నిర్వహించుటకు గౌరవ ప్రాజెక్ట్ అధికారి వారు నిర్ణయించడమైనది. దీనిలో భాగంగా 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న అందరు విద్యార్థులకు తేదీ. 03.11.2025 న స్థాయి పరీక్ష నిర్వహించడమైనది.

ఈ పరీక్షలో విద్యార్థుల కనీస విద్యా సామర్థ్యాలను అంచనా వేసి వారిని నాలుగు స్థాయిలలో విభజించి వారి విద్యా స్థాయిని అనుసరించి ప్రత్యేక రెమిడియల్ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడమైనది. విద్యార్థుల విద్యా స్థాయిలను పెంపొందించే విధంగా 60–బోధనా దినముల కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. దీనిని అన్ని గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో అమలు పరుచుటకొరకు అందరు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ విద్యా ప్రగతి కార్యక్రమం సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలోని అన్ని గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో తేది. 04.11.2025 నుండి తేది. 16.02.2026 వరకు అమలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అమలు చేయడం వలన గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థుల విద్యా స్థాయిలు మెరుగవుతాయని మరియు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహద పడుతుందని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), సీతంపేటలో గౌరవ ప్రాజెక్ట్ అధికారి వారు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అందరు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అందరు విద్యార్థులు ఆశించిన విద్యా ప్రగతి సాధించేటట్లు చూడాలని సూచించారు. ఉపాధ్యాయులు దీనిని మంచి అవకాశంగా భావించి పేద గిరిజన పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఎ. ఉపవిద్యాశాఖాదికారి జి.రామ మోహన రావు, సీతంపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వసంతలక్ష్మి, సిఎంఓ సిహెచ్. చిరంజీవులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కృష్ణంపాలెం భూనిర్వాసితులుకు అండగా గుడివాడ, కరణం, బొడ్డేడ

**అచ్చుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం కృష్ణంపాలెం భూనిర్వాసితులు ఆర్ ఆర్ కల్పించి న్యాయం చేయాలని,పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని,సమస్య మద్దతు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకలు అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామంలో భూనిర్వాసితులు యొక్క అందరికీ ఆర్ ఆర్ కల్పించి న్యాయం చేయాలని అలాగే పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అ సమస్యలపై వినతిపత్రం అందజేశారు...అలాగే గతం నెల 9వ తేదీన అనకాపల్లి జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు,పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు కలిసిన కృష్ణంపాలెం భూనిర్వాసితులు యొక్క సమస్యపై వినతిపత్రం అందజేశారు... ఆ యొక్క సమస్యపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలు మేరకు రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామం వెళ్లి భూనిర్వాసితులతో మాట్లాడుతూ వారికి అన్ని విధాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని చెప్పడం జరిగింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మాజీమంత్రివర్యులు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడవరం నియోజవర్గ సమన్వయకర్త.గుడివాడ అమర్నాథ్ మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలం అచ్యుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు,గ్రామ భూ నిర్వాసితులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పంచాయతీల్లో టీడీపీ గ్రామశాఖ కమిటీలు ఎన్నిక



**దేవరాపల్లి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ, చింతలపూడి పంచాయతీల్లో తెలుగు దేశం తరుపున నూతన కమిటీలను ఎన్నుకున్నామని ఆ పంచాయతీ టీడీపీ గ్రామశాఖ పూర్వ అధ్యక్షుడు ముక్కు ఈశ్వరరావు తెలిపారు. తమ పంచాయతీల పరిధిలోని అన్ని శివారు గ్రామాలకు చెందిన టీడీపీ శ్రేణుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగిందన్నారు. తామరబ్బ గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా జడ్డేటి రమణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా మొసలి దేముళ్లు, ఉపాధ్యక్షులుగా తొత్తడి మహేష్, కోశాధికారిగా ఇంటి దేముడమ్మని ఎన్నుకున్నామన్నారు. చింతలపూడి గ్రామ శాఖ అధ్యక్షులు దాయిరి దేముడు, ఉపాధ్యక్షులు ములగమ్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి కొమ్ము శంకరరావు, కోశాధికారి నంది దేముడు వారితో పాటు కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, బూత్ కమిటీ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన తామరబ్బ, చింతలపూడి గ్రామశాఖ నూతన కమిటీలకు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అభినందనలు తెలిపారు.

## తాండవ జలాశయం వద్ద కార్తీకమాస మహోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద**



**నర్సీపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాతవరం మండల అధికారుల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తాండవ నల్లకొండమ్మ ఆలయం వద్ద కార్తీకమాస మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటువంటి కార్తీకమాస మహోత్సవాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో ఎన్నో ఒత్తిళ్ల గురవుతూ ఉంటారని, వారి కోసం ఇటువంటి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అధికారులు పేదల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోంద్రు మరిడయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటంశెట్టి సీతారామ్మూర్తి, మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నం రూరల్ లో డ్రోన్ కెమెరాలతో పోలీసులు ప్రత్యేక నిఘా



నర్సీపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్: నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలో రూరల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ రూరల్ పోలీసులతో కలిసి డ్రోన్ సహాయంతో ప్రత్యేక సర్వే నిర్వహించారు నెల్లిమెట్ట, గబ్బడ, గురందరపాలెం, ఏటిగౌరంపేట మరియు పరిసర గ్రామాలలో డ్రోన్ సర్వే నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులు మరియు గంజాయి వాడకం వంటి అంశాలను పరిశీలించారు. సర్వే సందర్భంగా ఆరుగురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ పట్టుబడగా, వారిపై సంబంధిత చట్టపరమైన కేసులు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు పోలీస్ అధికారులు ప్రజలకు సూచిస్తూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం, గంజాయి వాడకం లేదా ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని, ఈ విధమైన చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బి. కింతాడలో శ్రమదాన కార్యక్రమం

**దేవరాపల్లి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారి దేవాలయం వద్ద నుంచి సిమెంట్ రోడ్డుకి ఇరువైపులు గ్రామంలోకి వెళ్లే వరకు పెరిగిపోయిన చెట్లు, తుప్పలు, డొంకలను తొలగించి శుభ్రం చేశారు. మాడుగుల నియోజకవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం బి. కింతాడలో శ్రమదాన కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం



పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారి దేవాలయానికి వచ్చిన భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాగేశ్వరావు శ్రమదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో గల్లా అప్పారావు, అచ్చం నాయుడు, బుగత శ్రీను, సియదల రాము, బుగత అప్పారావు, జి .రామారావు, ఈశ్వర రావు, చిట్టిబాల బంగారమ్మ, కడిమి చల్లయ్యమ్మ రైతులందరూ పాల్గొన్నారు.

## స్కేటింగ్‌లో వరుస విజయాలతో చైత్రదీపిక: జాతీయ స్థాయికి ఎంపిక

**నర్సీపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లోని శివాజీపాలెం స్కేటింగ్ రింక్ వద్ద ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన 37వ రాష్ట్రస్థాయి ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారిణి పి. చైత్ర దీపిక అద్భుత ప్రతిభ కనబరిచింది. 15 - 18 ఏళ్ల గ్రూప్ ఈవెంట్స్ (పెయిర్, కపుల్, షో గ్రూప్) విభాగాల్లో వరుస విజయాలు



నమోదు చేసి, మూడు పతకాలను సాధించింది. ఈ విజయంతో ఆమె 63వ జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. గతంలో 30వ రాష్ట్రస్థాయి పోటీల నుంచి పాల్గొంటున్న చైత్ర దీపిక, వరుసగా పతకాలు సాధిస్తూ స్థానికులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, ప్రవాసాంధ్రులకు గర్వకారణంగా నిలుస్తోంది. తాజా పతకాలతో కలిపి చైత్ర దీపిక ఇప్పటివరకు మొత్తం 57 పతకాలను సాధించడం విశేషం.

# క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో ప్రతిభ చూపిన మార్వాడి విశ్వవిద్యాలయం

**- ఆసియాలో 353వ ర్యాంకు ఈ స్థాయిలో ర్యాంక్ సాధించిన మొదటి భారతీయ విశ్వవిద్యాలయంగా మార్వాడి విశ్వవిద్యాలయం**

**విశాఖపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** గుజరాత్‌లోని ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో ఒకటైన మార్వాడి విశ్వవిద్యాలయం, క్యూఎస్ ఆసియా విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2026లో చారిత్రాత్మక అడుగుపెట్టింది. తన తొలి ప్రవేశంలోనే 353వ ర్యాంక్‌ను సాధించడం ద్వారా విశేషమైన విజయాన్ని నమోదు చేసింది. ఈ మైలురాయి, క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో మార్వాడి విశ్వవిద్యాలయాన్ని భారతదేశంలోని అగ్రశ్రేణి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సరసన నిలబెట్టిందని ఆ యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంజీత్ సింగ్ వెల్లడించారు. ఏ భారతీయ విశ్వవిద్యాలయం కూడా సాధించని అత్యున్నత తొలి ర్యాంక్‌గా ఇది చరిత్ర సృష్టించిందన్నారు. ఈ మైలురాయితో, గుజరాత్‌లోని మార్వాడి విశ్వవిద్యాలయం అధికారికంగా గుజరాత్‌లో నంబర్ 1 ప్రైవేట్ విశ్వవిద్యాలయంగా మరియు క్యూఎస్ ర్యాంకింగ్ 2026లో భారతదేశంలోని అగ్రశ్రేణి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలిచిందన్నారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ఆసియా 2026లో గుర్తింపు పొందిన ఈ విశ్వవిద్యాలయం, ర్యాంక్ 353 వద్ద అరంగేట్రం చేసిన ఆసియాలో అత్యంత తక్కువ వయస్సు గల ప్రైవేట్ విశ్వవిద్యాలయంగా కూడా నిలిచిందని, ఇది దాని విద్యా నాణ్యత, ప్రపంచస్థాయి దృష్టి మరియు అగ్రశ్రేణి ప్రతిభకు ప్రతీక అని చెప్పారు. ప్రతి సంవత్సరం క్యూఎస్ క్వాక్వారెల్లి సైమండ్స్ ప్రచురించే క్యూఎస్ ఆసియా విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్, ఆసియాలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలను ప్రతిష్టాత్మకంగా హైలైట్ చేస్తాయని, ఈ ర్యాంకింగ్స్‌లో విశ్వవిద్యాలయాలను విద్యా మరియు ఉద్యోగదాత కీర్తి, పరిశోధన పనితీరు, అధ్యాపక-విద్యార్థి నిష్పత్తి, మరియు అంతర్జాతీయ వైవిధ్యం వంటి ముఖ్యమైన ప్రమాణాల ఆధారంగా అంచనా వేస్తారన్నారు. మార్వాడి విశ్వవిద్యాలయం అంతర్జాతీయీకరణ మరియు అధ్యాపక నాణ్యత విభాగాల్లో కూడా ఆసియా టాప్ 100లో స్థానం సంపాదించిందన్నారు. మార్వాడి విశ్వవిద్యాలయం మొదటిసారిగా అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లోకి ప్రవేశించడం, సంస్థకు ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. ఆసియాలో అత్యంత ఆశాజనకమైన ఉన్నత విద్యా కేంద్రాలలో తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంది. ఈ గుర్తింపు, మార్వాడి విశ్వవిద్యాలయం యొక్క దూరదృష్టి నాయకత్వం, అంకితభావం కలిగిన అధ్యాపక బృందం, మరియు పరిశోధన ఆధారిత అభ్యాసాన్ని అంతర్జాతీయ దృష్టికోణంతో మిళితం చేసే ప్రగతిశీల విద్యా విధానంకు ప్రతీకగా నిలుస్తోందని ఆయన వివరించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**– టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**

**– ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన విజయ్**

నర్సీపట్నం నవంబర్ 6 మేజర్ న్యూస్: నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తురకబడి) ప్రాంగణంలో రోటరీ క్లబ్ సౌజన్యంతో సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ గారు మాట్లాడుతూ, విద్యార్థులకు ఆరోగ్యకరమైన శుద్ధ జలాన్ని అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధులను మనస్ఫూర్తిగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లలో అనవసరమైన వీడియోలకు బదులుగా, విజ్ఞానాన్ని పెంచే అవసరమైన వీడియోలు చూడాలని విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాల విద్యార్థులకు ఆట స్థలాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, విద్యార్థులకు భోజన వసతి కోసం ప్రత్యేకంగా షెడ్ ఏర్పాటు చేసేందుకు తన సంసిద్ధత వ్యక్తం చేశారు. అనంతరం, వాటర్



ప్లాంట్ దాతలైన దంగేటి సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వరరావు గార్లను చింతకాయల విజయ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లు అప్పారావు, చైర్మన్ బాద స్వప్న, ఎంఈఓ నాగేంద్ర, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జంపన నాగేంద్ర రాజు, క్లబ్ అధ్యక్షులు ఎల్లమెల్లి శ్రీనివాసరావు, ప్రముఖ ఆడిటర్ జేవిఎస్ జోగారావు. జెవి. రాజ్ కుమార్. వార్డ్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలకు విద్యుత్ కు అంతరాయం నేడు



**దేవరాపల్లి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిలకింతాడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు కు అంతరాయం కలుగుతుందని దేవరాపల్లి మండల ట్రాన్స్ కో ఏఈ కర్రి శంకరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎం.అలమండ, ఎన్.గజపతినగరం, ములకలాపల్లి, కొత్త పెంట, గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని, ఆర్ డి ఎస్ పనులు నిమిత్తం విద్యుత్తు నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యుత్తు అంతరాయానికి ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ శంకరరావు కోరుతున్నామన్నారు.

## మాక్ అసెంబ్లీకు వాలాబు విద్యార్థి ఎంపిక

**దేవరాపల్లి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని వాలాబు గ్రామానికి చెందిన శిరగం శ్రావణ్‌కుమార్ రాష్ట్రవేదికపై మెరవనున్నాడు. దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ (హెచ్ఈసి) చదువుతున్న శ్రావణ్, నియోజకవర్గ స్థాయిలో ఇటీవల



నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో అగ్రస్థానం సాధించి విశేష ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 26న అమరావతిలో జరగనున్న మాక్ అసెంబ్లీలో శ్రావణ్ విద్యార్థి శాసన సభ్యుడిగా పాల్గొననున్నట్లు కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ బి. అనురాధ తెలిపారు. ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిన ఈ అవకాశంతో శ్రావణ్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించనుంది. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. అనురాధ, అధ్యాపకులు శ్రావణ్‌ను అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## హెరిటేజ్ డైయిరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

**– ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేనేజర్ కూండ్రపు శేషు**



**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజరున్యూస్:** మండలంలో నాయనమ్మ పాలెంలో హెరిటేజ్ పాడి రైతులకు డైయిరీ మేనేజర్ కూండ్రపు శేషు పశు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రైతుకి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డైయిరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ రూ. 40లకు అందిస్తున్నామన్నారు. హెరిటేజ్ లో పాలు పోస్తున్న ప్రతి రైతుకు అండగా నిలబడతామన్నారు.హెరిటేజ్ డైయిరీ డాక్టర్ హేమసుందర్ చేతుల మీదుగా పాడి 40 పశువులకు డివార్మింగ్ చేయడం జరిగింది అన్నారు. హెరిటేజ్ డైయిరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైయిరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి రూ 50వేలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాము, ఆర్ అప్పలనాయుడు, శ్రీనివాస్ రావు, సత్య,రాము, శివాజీ, సన్నీ బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

## సైన్స్ పోటీలకు ఎం.జే.పురం హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలకు ఎం జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రాజా రత్నకుమార్ తెలిపారు. మండలంలో ఎం జగన్నాధపురం హైస్కూల్ నుండి పి తారకేష్ (10వ.తరగతి), గోవర్ధన్



(10వ.తరగతి),జోషిత్ రోషన్ (9వ.తరగతి) అను విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు రమేష్, సింహాచలం, కన్నారావు, చంద్రశేఖర్, అప్పల నాయుడు, అప్పారావు, రాజు, పుష్పవల్లి, ప్రసన్నకుమారి, శ్రీనివాస్ రావు,మోదమాంబు, మోహన్, ఇయరుతి, దినేష్, మురళీ, లక్ష్మీ అభినందించారు.

## ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదారి ఆనంద్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ పిల్లా రామకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేయించుకుని ఆపరేషన్ కొరకు కిమ్స్ ఐకాన్ లో ఆపరేషన్ చేయించుకున్న వారికి గురువారం ఉచితంగా కళ్ల జోళ్లను బివిఎస్ఎన్ వర్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు,ఆగ్గాల హనుమంతరావు, జేవీఎస్ రాజు, చుక్కా అనురాధ, బండారు నాయుడు, కర్రీ వెంకటస్వామి నాయుడు, జోగినాయుడు, కే తాతబాబు, విశాఖ డైయిరీ మేనేజర్ గురునాథ్,తదితరులు పాల్గొన్నారు.

## మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ



**కొయ్యూరు, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మోక్ష ధర్మ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ జు్రా.గౌరీ పార్వతి పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరం పంచాయతీ రామరాజుపాలెం ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యే సరైన మార్గం అన్నారు. తల్లిదండ్రులను గురువులను ఎల్లవేళలా పూజించాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. గురువు మాట విని నడుచుకున్న వారికి సమాజంలో విలువతో పాటు గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థులంతా బాగా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ ప్రతినిధులకు ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, ఉపాధ్యాయులు భరత్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అరటి పళ్ళు వ్యాపారి అప్పలనర్సమ్మ



**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజరున్యూస్:** అచ్యుతాపురం జంక్షన్ లో అరటిపళ్ళు అమ్ముకునే జీవిస్తున్న సింగంపల్లి అప్పలనరస కు గురువారం ఒక చేతికవర్ దొరికింది. వెంటనే పోలీస్ స్టేషన్కు అప్పగించింది. పోలీసులు ఆ కవర్ ని పరిశీలించగా నాగ మంత్రి జయశ్రీ అనే వృద్ధురాలు ఫోన్ పెన్షన్ బుక్కు ఆధార్ కార్డు పాన్ కార్డు బ్యాంకు బుక్ తో పాటు రూ. 4,500లు ఉన్నాయి. సంబంధించిన వృద్ధురాలకు సమాచారం తెలియజేశారు. సీఐ నెమ్మి గణేష్ సమక్షంలో అప్పలనరస చేతుల మీదుగా వృద్ధురాలికి కవర్ను అప్పగించారు. ఆమె సంతోషించింది. అరటి పళ్ళు వ్యాపారి అప్పలనర్స నిజాయితీని మెచ్చుకొని నగదు బహుమతిగా అందించారు. ఆమెను సీఐ నమ్మి గణేష్,సిబ్బంది అభినందించారు.

## అమ్ములు గుమ్మల్లమ్మ తల్లి పండగ సందర్భంగా వాలీ బాల్ పోటీలను ప్రారంభించిన

**- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్**



**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో గురువారం శ్రీ శ్రీ శ్రీ అమ్ములు గుమ్మళ్ళమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ హోరాహోరీగా జరుగుతున్న ఈ వాలీబాల్ పోటీలలో 20 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామ,ఇలవేల్పు దేవతల పండుగలంటే క్రీడాపోటీలు నిర్వహించడమనేది తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ అన్నారు.ఏ సందర్భమైనా క్రీడాపోటీలు అనేటప్పటికి యువత ఉత్సాహం పాల్గొని, వారికి ఆ క్రీడలపై ఉన్న ఆశక్తి ద్వారా మెళుకువలు నేర్చుకుంటూ పోటీలలో విజేతలుగా నిలబడాలని ఆకాంక్షించారు.ఈ పోటీలలో గ్రామస్తులు, కూటమి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపిన ఉద్యోగులు

**- వాకపల్లిలో వన సమారాధన కార్యక్రమం**



**దేవరాపల్లి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం వన సమారాధన వాకపల్లి చందన వ్యాలీ గార్డెన్స్ సందడిగా మారింది. నిత్యం బిజీ బిజీగా విధులు నిర్వర్తిస్తూ గడిపిన మండల పరిషత్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు, ఎంపీడీవో పరిపాలన అధికారి డి.వి. లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, సచివాలయ సిబ్బంది తో కలిసి మూడు టీములుగా ఏర్పడి, క్రికెట్ ఆడుతూ సిబ్బందిని ఉత్సాహపరిచారు. అలాగే మహిళా ఉద్యోగులకు కుర్చీలాట, మొదలగు గేమ్స్ తో ఆ ప్రాంగణమంతా ఈ వన సమారాధనలో భాగంగా సందడిగా గడిపారు. ఆటల్లో గెలుపొందిన సిబ్బందిని అభినందిస్తూ ఎంపీడీవో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎంపీడీవో సువర్ణరాజు మాట్లాడుతూ ఆటల్లో పనుల ఒత్తిడిలో సతమతమయ్యే అధికారులు, సిబ్బందికి ఆటవిడుపు కార్యక్రమం ఉద్దేశంతో ఈ వన సమారాధన ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ భవ్య తేజ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గుమ్మిడి అమ్ముల పేరంటాలు తల్లిని దర్శించుకున్న

**- రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ గుమ్మడి అమ్మల పేరంటాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి వి జి గణబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజా వైద్యం ప్రజల హక్కు

**- మెడికల్ కాలేజీలు ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా పూడిమడకలో వైఎస్ఆర్ పార్టీ కోటి సంతకాలు సేకరణ**



**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ప్రజా వైద్యం... ప్రజల హక్కు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పూడిమడక లో జరిగిన వైసిపి కోటి సంతకాలు సేకరణ– ప్రజా ఉద్యమం కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా హాజరై న వైసిపి నాయకులు యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ "కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జి బొడ్డేడ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు పార్టీ అధ్యక్షులు .వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ రోజు పూడిమడక గ్రామం లోవైయస్సార్ వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడపల్లివైయస్సార్ పార్టీ అప్పారావు "మరియు "పూడిమడక వైయస్సార్ పార్టీ నాయకులు,అచ్యుతాపురం మండలం వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మావతి శ్రీనివాసరావు,మండల కో ఆప్షన్ సభ్యులు చేపల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన " మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగావైయస్సార్సీపి వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్తటి.కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త .బొడ్డేడ ప్రసాద్ హాజరైన ఈ కార్యక్రమం ద్వారా కోటి సంతకాల కార్యక్రమాన్ని సేకరించడంతోపాటుగా, పూడిమడక గ్రామానికి సంబంధించిన ప్రధాన సంస్థలైన పూడిమడక జెట్టి పనులు ను పూర్తి చేయించాలని.270 బ్రాండిక్స్ పెండింగ్ ప్యాకేజీ ఇప్పించేలా కృషి చేయాలని ఏపీఐఐసీ పెండింగ్ 1000 ప్యాకేజీల్ని మంజూరు చేయించాలని, ఎస్సీ జెడ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అయిన ఏ ఈ టి యల్ విడుదల చేస్తున్న వాయు కాలుష్యం నుంచి పూడిమడక గ్రామ ప్రజల ప్రాణాలని రక్షించాలని ఎస్ ఈ జెడ్ పరిశ్రమంలోంచిపరిశ్రమంలోంచి రాత్రిపూట ఉప్పుటేరు లోకి విడుదల చేస్తున్న జల కాలుష్యాన్ని అరికట్టాలని ఎస్ ఈ జెడ్ ఎస్ ఈ జెడ్ పరిశ్రమల్లో పూడిమడక నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా కంపెనీలు "మరియు "ప్రభుత్వ మీద ఒత్తిడి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు,తంత్రడి సర్పంచ్ చోడిపల్లి దేముడు,మల్లవరం రవీంద్రా రాజు తిమ్మరాజుపేట ఉప సర్పంచ్, ఎలమంచిలి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి కాండ్రేగుల రాజు,పూడిమడక,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారుబి...

## ఉమా ధర్మ లింగేశ్వర స్వామి పనిగిరి ప్రదర్శన సందర్భంగా

**- భక్తులకు ప్రసాదం పంపిణీ చేసిన శ్రీకృష్ణదేవరాయ మహిళ సంక్షేమ పూర్వ సంఘ అధ్యక్షురాలు వాణిశ్రీ**





**అచ్యుతాపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా,రాంబిల్లి మండలం ,పంచదార్ల శ్రీశ్రీశ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి పడిగిరి ప్రదక్షణ లో భక్తులు భారీ సంఖ్యలో చాలా ఉత్సాహంగా, సంతోషంగా, సనాతన ధర్మ రక్షణలో భాగంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు వెంకటాపురం శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రం వద్ద సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు కేశవభట్ల వాణిశ్రీ మరియు కాపునాడు మహిళా అధ్యక్షురాలు మహాలక్ష్మి వీర మహిళ సతివాడ జ్యోతి లక్ష్మీ తదితరులు ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ గ్రామ సర్పంచ్ తాతబాబు రమేష్ నాయుడు రామకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు ముందుకు అమ్మవారి జాతర

**పరవాడ, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రసిద్ధి చెందిన వెన్నెల పాలెం మరిడిమాంబ జాతర వివాదం రాష్ట్ర హైకోర్టు చెంతకు చేరింది. దీనిపై రాష్ట్ర హైకోర్టు గురువారం జరిగే అమ్మవారి జాతర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అనకాపల్లి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ను ఆదేశించింది. మరిడి మాంబ అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా స్వేచ్ఛగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీని ఆదేశించింది. అక్టోబర్ మూడవ తేదీన వెన్నెల పాలెం రామాలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా తలెత్తిన వివాదం నేపథ్యంలో గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు రాష్ట్ర హైకోర్టును రిట్ పిటిషన్ నెంబర్ 29725/2025తో ఆశ్రయించారు. ఈ పిటిషన్ లో గ్రామపంచాయతీ, సర్పంచ్ సాంప్రదాయ, కట్టుబాట్ల పాత్రకు రక్షణ కల్పించి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా పోలీస్ సూపరిండెంట్ను ఆదేశించాలనే హైకోర్టును ఆశ్రయించారు. అయితే పిటిషనర్ వెన్నెల అప్పారావుకు వ్యతిరేకంగా సీసీ నెంబర్ 14/2025తో క్రిమినల్ కేస్ ఉందని అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రాష్ట్ర హైకోర్టు గురువారం వెన్నెల పాలెం లో జరిగే మరిడిమాంబ జాతర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా జిల్లా పోలీస్ సూపరిండెంట్ చర్యలు చేపట్టాలని జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప మంగళవారం ఇచ్చిన తీర్పులో ఆదేశించారు.

## యువజనోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

**ఈనెల 10 నుంచి జిల్లా స్థాయి యువజనోత్సవాలు**

**-జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 06, మేజర్‌న్యూస్:** జిల్లా యువజన సంక్షేమ శాఖ అనకాపల్లి ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ సూచించారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన పోస్టరును గురువారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 15 నుంచి 29 ఏళ్లలోపు యువ కళాకారులకు ఈ నెల 10 వ తేదీన అనకాపల్లి ఏ.ఎం. .ఏ.ఎల్ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఏడు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలను రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయి మొదటి స్థానంలో నిలిచిన విజేతలను జాతీయ స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. సెట్విన్ సీఈవో కె. కవిత మాట్లాడుతూ పోటీలలో పాల్గొనే వారి పేర్లు, వివరాలు http://forms.gle/sqUJBLyq6Sgx45sUA ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 7989781344, 8885721164 ఫోన్ నెంబర్‌లో సంప్ర దించాలని సూచించారు. కార్యక్రమంలో డి ఈ ఓ అప్పారావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి మార్గం అనుసరణీయం..

నరసన్నపేట, నవంబర్ 6, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా గురువారం మారుతీనగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు 90 మందికి డ్రెస్సులు, చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని నమ్మిన మహానుభావుడు శ్రీ సత్య సాయి బాబా అని, స్వామి భక్తులు ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సత్య సాయి అడుగుజాడల్లో ప్రయాణిస్తూ ముందుకు సాగుతున్న సత్యసాయి సేవా సంస్థల సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సత్య సాయి ప్రేమ స్వరూపడని, సాయి మార్గం అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బగ్గు అర్చన, మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, కార్యనిర్వహణాధికారి దాక్షాయిని, వైశ్య సంఘ ప్రతినిధులు నాయకులు జామి వెంకటరావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల సేవాదళ్ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు బెండి ఆనందరావు, మాజీ సర్పంచ్ లు, గొద్దు చిట్టిబాబు, రాజేశ్వరి , బి భాస్కరరావు, కన్వీనర్ ఎం.ఎల్ నాయుడు, ఆర్ అప్పలస్వామి , ఫోటోజు నాగేశ్వరరావు, ముద్దాడ గోపాలరావు, ఎల్వి రమణ, కోరాడ గోవిందరావు, తర్ర చిన్న జగ్గు నాయుడు, జామి రామకృష్ణ, రత్న ప్రభ, ఆర్ నిర్మల, పైడి నారాయణమ్మ పాల్గొన్నారు.





# పురుగులు ఉంటాయి జాగ్రత్త..!

- పేటలో నాణ్యతలేని, నాసిరకం వస్తువులు విక్రయం
- వినియోగదారులను మోసం చేస్తున్న వ్యాపారులు
- కనీస స్పందన లేని అధికారులు




నరసన్నపేట, నవంబర్ 6, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో తినుబండారాలు, స్వీట్ స్టాల్స్, హోటల్స్, షాపింగ్ మాల్ లో వినియోదారులను వ్యాపారులు ఘోరంగా మోసం చేస్తున్నారు. నాసిరకం నాణ్యతలేని వస్తువులను వినియోగదారులకు అధిక ధరలకు అంటగడుతున్నారు. దీనిని నిరోధించవలసిన అధికారులు మామూలు దండుకుంటూ కనీస తనిఖీలు చేయకపోవడం వల్ల వ్యాపారులు ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారు. నరసన్నపేట పట్టణంలో జరిగిన తాజా సంఘటన దీనికి ఉదాహరణ : పోలాకి మండలం మబగాం గ్రామానికి చెందిన మోహన్ రావు బుధవారము నరసన్నపేట పట్టణంలోని వసుంధర స్వీట్ స్టాల్ లో డ్రై ఫ్రూట్స్ 450 రూపాయలు చెల్లించి కొనుగోలు చేశారు. ఇంటికి తీసుకెళ్లి బాక్స్ తెరిచి చూస్తే బాక్స్ నిండా పురుగులు దర్శనం ఇవ్వడంతో గురువారం ఉదయం దుకాణ యజమాని ప్రశ్నించారు. తమకు తెలియదు అంటూ, తమ దగ్గర కొనలేదంటూ ముందు వాదనే దిగిన దుకాణ యజమానులు, బిల్లు చూపించి ప్రశ్నించేసరికి వస్తు మార్పిడి చేస్తామని చెప్పి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ప్రజా ఆరోగ్యానికి దెబ్బతీసే నాసిరకం, కాలం చెల్లిన వస్తువుల విక్రయం ద్వారా ప్రతినిత్యము లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్న ఇటువంటి వ్యాపారులపై ఆహార కల్తీ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వినియోగదారులు భారీ స్థాయిలో నష్టపోతున్నారు. ఇలాంటి మోసాలు జరిగినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియపరిచే బోర్డుల సైతం ఎక్కడా కానరాకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం. నరసన్నపేట పట్టణంలో ఇటువంటి సంఘటనలు నిత్య కృత్యమయ్యాయి. పరిశీలించి చర్యలు చేపట్టవలసిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పట్టణంలో ఎక్కడా తనిఖీ చేసినట్టు, నకిలీ వస్తువులు గుర్తించినట్లు ఎటువంటి సమాచారము. అసలు అధికారులు ఉన్నారా? తనిఖీలు నిర్వహిస్తున్నారా అనే ప్రశ్న కూడా వినియోగదారుల్లో ఉద్భవిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు జాడ లేకపోవడంతో వినియోగదారులు నిలువునా మోసపోతున్నారు. కనీసము ఎవరికి ఫిర్యాదు చేయాలని అంశం కూడా తెలియక ఇబ్బంది పడుతున్నారు. నరసన్నపేట పట్టణంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నారా అని ప్రశ్నిస్తున్నారు.

# మొక్కలతో పర్యావరణహితం



నరసన్నపేట, నవంబర్ 6, మేజర్‌న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కార్తీక సమారాధన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పర్యావరణానికి హితం చేస్తాయని, మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని, విద్యార్థులందరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతారని, కార్తీక మాసం సందర్భంగా ప్రజలందరూ తమ పరిసరాలలో మొక్కలు నాటడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి విద్యార్థి తమ గ్రామాలలో ప్రజలను మొక్కలు నాటించడంలో చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టీ. త్రినాధ రావు, పి. త్రినాధ రావు, నాగరాజు, డిల్లేశ్వరరావు, పూజ భరద్వాజ్, పవిత్ర, కృష్ణవేణి,లక్ష్మీ తనూజ,రాంబాబు, వాసుదేవరావు, గిరీష్ శ్రీవిద్య, ఉమామహేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు 34 మంది విద్యార్థులు



నరసన్నపేట, నవంబర్ 6, మేజర్‌న్యూస్: నరసన్నపేట పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 34 మంది ఎంపికైనట్లు హెచ్ఎం పైడి వెంకటరావు తెలియజేశారు. వాలీబాల్, బ్యాడ్మింటన్,సాఫ్ట్బాల్, బేస్బాల్, స్విమ్మింగ్, ఫుట్బాల్, గట్కా మొదలగు క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు.శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహిస్తున్న ఎంపిక పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని, రాష్ట్రస్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం పాఠశాలలో అభినందించారు. ఇన్చార్జి హెచ్ఎం రూపవతి,ఉపాధ్యాయులు సాయి శ్రీనివాస్ శర్మ, పీడీలు ఎం వి, రమణ, కె. గణపతి రావు పాల్గొన్నారు.

# రాగోలు లో రచ్చబండ...



శ్రీకాకుళం, నవంబర్ 6, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు పంచాయతీలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు చిట్టి జనార్ధన రావు,సర్పంచ్ గేదెల చంగలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం,ముకళ్ళ తాతబాబు, బొబ్బది చంద్రమౌళి, కంచు వసంతరావు, చిట్టి రవికుమార్, బాన్న నర్సింగరావు, గుండ హరీష్, మనోజ్ కుమార్, బోర చంటి, బాన్న శ్రీనివాసరావు,కూర్మారావు,ఎంపిటిసి గుండ భాస్కరరావు,మండల యూత్ ప్రెసిడెంట్ యళ్ళ శ్రీను, SC సెల్ అధ్యక్షులు యజ్జల గురుమూర్తి చింతపల్లి హరి, పెద్దిన హరి,బట్న కృష్ణ, బట్న రమణ, గేదెల వెంకటరమణ, ముద్దాడ శ్రీను, ముచ్చ జగదీష్, పలాస రమేష్, పల్లా నర్సునాయుడు మహిళలు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ,మహిళలు యువత అందరూ పాల్గొన్నారు.

# తాగునీటి బోర్లు కు భూమి పూజ



సంతబొమ్మాలి, నవంబర్ 6, మేజర్‌న్యూస్: మండలం లో మరువాడ పంచాయతీలో శ్రీ కొత్తమ్మతల్లి గుడి వద్ద మరియు బీసీ కాలనీ లో రెండు తాగునీటి బోర్లు ఏర్పాటుకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతాలకు సురక్షిత మంచినీరు అందించే కార్యక్రమంలో భాగంగా మరువాడ పంచాయతీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి

## - న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె హరిబాబు



శ్రీకాకుళం, నవంబర్ 6, మేజర్‌న్యూస్: కాశీబుగ్గ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించి వారికి తోడ్పాటు అందించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె హరిబాబు సూచించారు. రాగోలులోని జెమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన కాశీబుగ్గ దుర్ఘటన క్షతగాత్రులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. బాధితులకు అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, వారికి చెల్లించాల్సిన నష్టపరిహారం అంశంపై కూడా ఆరా తీశారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఆయన వైద్యులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఏ హేమంత్, కోఆర్డినేటర్ ఎం హర్షవర్ధన్, సిహెచ్ మీనా, జి ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో రేషన్ పంపిణీ



**శ్రీకాకుళం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మత్స్యకారులకు 50 కేజీలు చొప్పున బియ్యం పంపిణీ,కేజీ చొప్పున ఆయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, పంచదార పంపిణీ కార్యక్రమం.విపత్తుల సమయంలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలకు ముందు ఉంటుంది శ్రీకాకుళం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ మొంతా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన మత్యకార కుటుంబాలకు, ఇతర కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం నిమిత్తం నిత్యవసర సరుకులను అందజేస్తుంది. శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం బలరాంపురం మత్స్యకార కుటుంబాలకు 50 చెప్పున రేషన్ బియ్యం ను మంగళవారం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అందజేశారు. కేజీల బియ్యం, కేజీ ఆయిలు కందిపప్పు ఉల్లిపాయలు బంగాళదుంపలు పంచదార ఒంటి నిత్యవసర సరుకులను కూడా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అందరికీ అందజేయాలని అధికారులకు చెప్పారు కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అటవీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం



**శ్రీకాకుళం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలోని కోటి సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సహకార సంస్థ సీతంపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహజ సేంద్రీయ వ్యవసాయ మరియు అటవీ ఉత్పత్తుల విక్రయ కేంద్రంను శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో గిరిజన ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న సహజ, సేంద్రీయ ఉత్పత్తులను పట్టణ ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రం రైతులకు, గిరిజనులకు ఆదాయ వనరుగా, వినియోగదారులకు ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాల వనరుగా మారుతుందని తెలిపారు. సేంద్రీయ ధాన్యాలు, మసాలా దినుసులు, తేనె, వన్య ఉత్పత్తులు తదితర పదార్థాలు ఈ విక్రయ కేంద్రంలో లభ్యమవుతాయని విక్రయదారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెరుగైన పనిముట్లు అందించండి

**నరసన్నపేట, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలోని పొందర, కూరాకుల కులాలకు చెందిన ప్రజల జీవనోపాధి మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర పొందర కూరాకుల చైర్ పర్సన్ దామోదర్ నర్సింహలు విజ్ఞప్తి చేశారు. విజయవాడ బీసీ భవన్ లో బీ సీ కార్పొరేషన్ చైర్ పర్సన్, డైరెక్టర్ ల



సమావేశంలో పొందర కుల ఛైర్పర్సన్ దామోదర నరసింహలు ఆయన పాల్గొని మాట్లాడారు.పొందర/కూరాకుల వారు ప్రధాన వృత్తి వ్యవసాయ రంగం ఈ రంగంలో వారికి మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని వ్యవసాయానికి సరైన పనిముట్లను అందించి ప్రోత్సహించాలని కోరుతూ మంత్రి కి వినతి పత్రం అందించారు.

## ఈనెల 10న నౌపడలో మహాతీరువీధి మహోత్సవం

**సంతబొమ్మాళి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ గ్రామం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప మందిరంలో ఈనెల 10వ తేదీ కార్తీక మూడవ సోమవారం మహా తిరువీధి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడును . మాలాధారణ గురుస్వామి బ్రహ్మశ్రీ బాలమురళీకృష్ణ శర్మ విధాత నగేష్ శర్మ ఆశీస్సులతో. అయ్యప్ప మందిరం గురుస్వామి నక్క భీమారావు. సన్నిధానం గురుస్వామి కోట రాము రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఆధ్యాత్మికంగా ఈ మహా తిరువీధి కార్యక్రమం నిర్వహించబడుతుంది



నువ్వు కూడా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సన్నిధానం అయ్యప్ప మాలధారణ స్వాములు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మహిళలు దీపాలతో పెద్ద ఎత్తున హాజరుకావాలని గురుస్వామి కోట రాము రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. మహా తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపం వెలిగించి తిరువీధి కార్యక్రమాన్ని నిర్వహిస్తే శబరిమలలో జ్యోతి వెలిగించిన ఫలం దక్కుతుంది.కావున భక్తులు యావన్మంది విచ్చేసి ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని మహా తిరువీధి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

## పేదలకు అన్నదానం



**శ్రీకాకుళం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సరుబుజ్జిలి మండలం విజయరాంపురం గ్రామానికి చెందిన కూన హర్షవర్ధన్, రేఖ దంపతులు రేఖ పుట్టినరోజు సందర్భంగా 30 మంది అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్న నానాన్ని పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం చేసేందుకు ముందుకు వచ్చిన దంపతులకు ఫౌండేషన్ తరపున ఫౌండర్ చిన్ని అభినందించారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి యస్వంత్, రాము, ఆనంద్, రాజు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవాలయం లో లక్ష దీపారాధన

### - పెద్దఎత్తున హాజరైన భక్తులు

**కొత్తూరు, నవంబర్ 06, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు లో కొలువైన వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక పాడ్యమి సందర్బంగా దీపాలను వెలిగించేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. కొత్తూరు పరిసర ప్రాంతాలనుండి దీపాలను వెలిగించేందుకు ఆసక్తితో




పాల్గొన్నారు. మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలను వెలిగించారు. వీరితో సహా బిజెపి నేత కే దమయంతి, ఆర్ యస్ యస్ నేత పొగిరి రవి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎద్దు గోపాలదాస్ నాయుడు పాల్గొన్నా రు. కార్యక్రమానికి హాజరైన భక్తులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని కమిటీ ద్వారా తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. వెంకిటేశ్వర ప్రాంగణ మంతా భక్తులతో కిటకిట లాడింది.ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేశారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - మండల విద్యాశాఖాధికారి గోవిందరావు

**కోటబొమ్మాళి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** 2025-26 విద్యా సంవత్సర 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖాధికారి 2 డబ్బరు. గోవిందరావు అన్నారు. పాఠశాలను గురువారం ఆయన మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలను సందర్శించారు. ఈ



సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతి అడిగి తెలుసుకుని రానున్న పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సౌకర్యాలు, సమస్యలు పై విద్యార్థులను ప్రశ్నించారు. ప్రిన్సిపల్ వెంకటలక్ష్మికి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## వన్ దన్ వికాస్ కేంద్రాల్ని సద్వినియోగం చేసుకోవాలి

**అరకులోయ, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** గిరిజన మహిళల అభ్యున్నతి కోసం నెలకొల్పిన వన్ దన్ వికాస్ కేంద్రాలను గిరిజన మహిళలందరూ సద్వినియోగపరచుకోవాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు దేవదాసు కోరారు. అరకులోయ మండలంలోని చొంపి,సుంకరమెట్టలలో గల వన్ దన్ వికాస్ కేంద్రాలను ఆయన గురువారం సందర్శించారు.ఈ వన్ దన్ వికాస్ కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆయన ఆరా తీసి



పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు దేవదాసు మాట్లాడుతూ గిరిజన మహిళల ఆర్థిక బలోపేతానికి ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.ఈ నేపథ్యంలో వన్ దన్ వికాస్ కేంద్రాలను ఉపయోగించుకునే తీరుపై గిరిజన మహిళలకు అధికారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఆయన సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం నెరవేరేందుకు ఈ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. వన్ దన్ వికాస్ కేంద్రాల పథకం ద్వారా గిరిజన మహిళలు కాయ కష్టం చేసి పండించే పంటలను నేరుగా ఈ కేంద్రాలకు గిట్టుబాటు ధరతో విక్రయించి ఆర్థికంగా లాభపడవచ్చని ఆయన తెలిపారు.గిరిజన మహిళలు అమ్మకానికి తీసుకువచ్చే గిరిజన ఉత్పత్తులు దళారుల పాలు కాకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.వన్ దన్ వికాస్ కేంద్రాల నిర్వహణపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని ఎస్సీ.ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు దేవదాసు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కృష్ణారావు,భారతీయ జనతా పార్టీ యువ గిరిజన నాయకుడు రామచంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయిని మృతి పట్ల గిరిజన ఉద్యోగుల సంతాపం

**అరకులోయ, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం అరకు లోయకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కిల్లోగుడ గిరిజన సంక్షేమశాఖ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఏ.ఎస్.వరలక్ష్మి మృతి చెందడం పట్ల గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, గిరిజన ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు



గురువారం సంతాపం వ్యక్తం చేశారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఉపాధ్యాయిని స్వగ్రామం అరుకులోని నివాస గృహంలో గురువారం వేకువ జామున తుది శ్వాస విడిచారు.స్వతహాగా మంచి స్వభావం గల గిరిజన ఉపాధ్యాయురాలి అకాల మరణ సమాచారం అందుకున్న గిరిజన ఉద్యోగులు,గిరిజన ఉపాధ్యాయులు,గిరిజన నాయకులు,గిరిజన స్వచ్ఛంద సేవా సంస్థల కార్యనిర్వాహకులు,రాజకీయ పార్టీల కార్యకర్తలు అరుకు గ్రామానికి చేరుకొని ఉపాధ్యాయిని మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడ మండల జెడ్పీటీసీ చటారి. జానకమ్మ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్కీబారికి. సొర్రు,చటారి.కృష్ణారావు, అడకట్ల.కృష్ణారావులతో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, గిరిజన ఉద్యోగులు మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించారు. గిరిజన ఉపాధ్యాయురాలి అంత్యక్రియలకు కిల్లోగుడ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఆర్థిక సాయాన్ని అందజేశారు.మృతురాలికి కుమారుడు ఉన్నారు.

## లక్ష్మీపురంలో అయ్యప్ప స్వామి సేవా పీఠం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం



**భీమునిపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి సేవా పీఠంలో గురువారం అయ్యప్ప మండల దీక్షలో పాల్గొంటున్న అయ్యప్ప స్వాముల కోసం ఏర్పాటు చేసిన 41 రోజుల అన్నదాన కార్యక్రమాన్ని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆమెకు కళసంతో స్వాగతం పలికారు. అనంతరం సిరమ్మ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవా పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన బిక్ష కార్యక్రమం చాలా శుభ సూచకమైందని,ఈ కార్యక్రమం చూస్తుంటే ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఉన్నట్టుగా అనిపిస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలివైసీపీ మహిళా అధ్యక్షురాలు డబ్బీరుప్రశాంతి పట్నాయక్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బింగి. హరి కిరణ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో మరణించిన సత్తిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం



**విశాఖపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీలో ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రికల్ శాఖకు గుర్రై మరణించిన కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ఎలక్ట్రికల్ విభాగం పొరుగు సేవల సిబ్బంది గా విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రికల్ షాక్ తగిలి ఇటీవల మరణించిన సత్తిబాబు కుటుంబానికి ఎలక్ట్రికల్ విభాగం సమకూర్చిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మేయర్ చేతుల మీదుగా మరణించిన సత్తిబాబు భార్యకు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి విధులు నిర్వహించాలని, ఎలక్ట్రికల్ విభాగంలో ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న సత్తిబాబు ఎలక్ట్రికల్ షాక్ గుర్రై అక్టోబర్ 6, 2025న ప్రమాదవస్తు మరణించినారని వారి కుటుంబాన్ని అండగా ఉంటామని మేయర్ తెలిపారు. ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది సమకూర్చిన లక్ష రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించామని మేయర్ తెలిపారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని మేయర్ హామీ ఇచ్చారు.

## మొంథా తుఫాను కారణంగా చేపలు వ్యాపారం చేస్తున్న మహిళలకు కూటమి ప్రభుత్వం చేయూత...



**భీమునిపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 4వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాసి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో గురువారం 4వ వార్డు మంగమారిపేట, కొండార జంక్షన్, గోపేట గ్రామంలో మొంథా తుఫాను కారణంగా బాధిత చేపలు వ్యాపారం చేస్తున్న మహిళలకు రేషన్ డిపోలు వద్ద బియ్యం 50 కేజీలు, లీటర్ నూనె, కిలో కందిపప్పు, కిలో పంచదార, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు, బాధిత చేపల వ్యాపారం చేస్తున్న మహిళలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 4వ వార్డు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాసి త్రినాధ్ కుమార్, వార్డు సీనియర్ నాయకులు గరికిన కింగ్, 4వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గరికిన అప్పారావు , ఎఫ్డీఓ, యూనిట్ బూత్ ఇన్చార్జిలు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి గస్తీ లో అప్రమత్తం గా ఉండాలి..

- హద్దు దాటితే అరదండలు వేయండి
- పెందుర్తి సీఐ సతీష్ కుమార్



**పెందుర్తి, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో రాత్రి గస్తీ విధుల్లో పాల్గొనే సిబ్బందితో ప్రత్యేకంగా పలు సూచనలు చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ మమేకమై, రాత్రి సమయంలో ఏవైనా నేరాలు లేదా అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రాత్రి పహారా విధుల్లో శ్రద్ధ,అప్రమత్తం, క్రమశిక్షణ తప్పనిసరి అని సిబ్బంది తెలియజేసారు. సందేహాస్పద వ్యక్తులు, వాహనాలు,మూసి వేయబడిన దుకాణాలు, బ్యాంకులు, ఎటిఎంలు మరియు పబ్లిక్ ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలాని కోరారు.ప్రజల్లో భద్రతాభావం కలిగేలా పోలీస్ విజిబుల్ట్ స్పష్టంగా కనిపించేలా గస్తీ నిర్వహించాలనీ తెలిపారు. ప్రత్యేకంగా ఇంటిలిజెన్స్ ఎక్స్ఛేంజ్ సిస్టమ్ ఏర్పాటు చేసి ఒక సిబ్బందికి తెలిసిన సమాచారం మరో సిబ్బందికి తక్షణమే చేరే విధంగా సమన్వయం చేయాలన్నారు. ఏదైనా ఘటన, అనుమానాస్పద కదలిక లేదా సమాచారం వచ్చిన వెంటనే వైద్యుతిక కమ్యూనికేషన్ ద్వారా ల్ స్టేషన్ అధికారుల కు తెలియజేయాలని ఆదేశించారు.ప్రజల భద్రత మా ప్రాధాన్యం. రాత్రి సమయంలో కూడా పోలీసులు అప్రమత్తంగా, ప్రజల పక్కనే ఉన్నారు అనే నమ్మకం కలిగించాలని అన్నారు.విధిలో నిర్లక్ష్యం చేయకుండా, కర్తవ్యనిర్వహణలో బాధ్యతాభావంతో వ్యవహరించాలని సిబ్బందికి స్పష్టంగా తెలిపారు.బాధ్యతతో విధులు నిర్వహిస్తామంటూ సిబ్బంది తో తమ ప్రతిజ్ఞను వ్యక్తం చేశారు.

## గాజువాక డంపింగ్ యార్డ్ దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టండి

**– స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



విశాఖపట్నం నవంబర్ 6 : జివిఎంసి జోన్-6 పరిధిలో గల గాజువాక డంపింగ్ యార్డ్ లో దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన గాజువాక డంపింగ్ యార్డ్ లను 67, 76 వార్డుల కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గాజువాక డంపింగ్ యార్డ్ దుర్వాసనతో వెదజల్లుతున్నందున స్థానికులు విన్నపం మేరకు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కు తెలియపరిచినందున దానిని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ నుండి కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో ఎందుకు వ్యర్థాలు ఇంకా ఉన్నాయని అధికారులను ఆరా తీయగా! ప్రతిరోజు 3 వాహనాల ద్వారా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు వ్యర్థాలను తరలించడం జరుగుతుందని, ఏడాదికి 70 టన్నుల వ్యర్థాలను తరలిస్తున్నామని, దాదాపు 100 టన్నులు ఉత్పత్తి అవుతుందని, 30 టన్నులు నిల్వ ఉంటుందని, అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు అదనంగా చాలా వరకు సిల్ట్ తీయడం జరిగిందని అది డంపింగ్ యార్డ్ లో పేరుకు పోయిందని, పిఎల్.. సి, మెకానికల్ విభాగంతో మాట్లాడి అదనపు వాహనా లను ఏర్పాటు చేసి వారం రోజుల్లో మొత్తం వ్యర్థాలను తరలిస్తామని సహాయ వైద్యాధికారి కిరణ్ కుమార్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కు తెలిపారు.

# సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసిన పోలీసులు..

- ⇨ సైబర్ మాయగాళ్ళు తో అప్రమత్తంగా ఉండాలని సూచన
- ⇨ ఎవరిపైనేనా అనుమానం వస్తే వెంటనే పోలీసులను సంప్రదించండి..

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**





అమాయకులను తప్పుత్రోవ వైపుకు మల్లిస్తున్న ముఠా కి క్రిప్టో కరెన్సీ, మ్యుల్ అక్కౌంట్స్ సప్లయ్ చేస్తున్న నల్గొండ జిల్లా కి చెందిన ఇద్దరు నేరగాళ్లని, విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు లోతయిన దర్యాప్తు చేసి, ముద్దాయిలను అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కోదాడలో వారు ఉన్నట్లు నిర్ధారించుకొని వారిని చాకచక్యంగా పట్టుకొని రిమాండ్ కు తరలించారు.న్యాయమూర్తి ముద్దాయిలకు 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. జులై 29న మధ్యాహ్నం విశాఖ నగరంలోని గాజువాక పరిధి, కుర్మన్నపాలెం, నివాసి అయిన పదవీ విరమణ చేసిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి (76 ) కి టెలిగ్రామ్ యాప్ లో గోద్రెజ్ ప్రాపర్టీస్ అనే పేరు మీద గ్రూప్ లో సదరు వ్యక్తి ని యాడ్ చేసి, ఇంటివద్ద నుంచే పార్ట్ టైమ్ జాబ్ చేసుకోవచ్చు అని ఒక సందేశం రావడంతో, నిజం అనుకోని వారు పంపిన లింకు నందు అతని వివరాలు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ఆయనకు "5 స్టార్ రేటింగ్స్" ఇచ్చే పనిని అప్పగించారు. మొదట్లో కొన్ని టాస్కులు పూర్తి చేసిన తరువాత లాభాలు కూడా అందడంతో నమ్మకం ఏర్పడింది. తర్వాత "ఫైజా" అనే వ్యక్తి, తాను సి బి ఓ ఈ అనే కంపెనీకి సలహాదారునిగా పనిచేస్తున్నానని చెబుతూ, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మబలికి ఎన్ ఇ ఎఫ్ టి అలాగే ఐఎంపీఎస్, యూపీఐ మార్గాల ద్వారా డబ్బులు పంపించమని చెప్పడం జరిగింది. ఆ సూచనల ప్రకారం ఆయన మొత్తం రూ.15,51,000లు వివిధ బ్యాంకు లావాదేవీల ద్వారా జమ చేసారు. మొదట కొంత లాభం తిరిగి ఇచ్చి విశ్వాసం కలిగించిన తర్వాత, తన సొంత డబ్బు పెట్టుబడిగా పెడితే రెట్టింపు చేస్తామని నమ్మబలికారు. అయితే వాగ్దానం చేసిన లాభాలు ఎప్పుడూ రాలేదు. దానికి బదులుగా, డబ్బు విడుదల చేయాలంటే మరింత మొత్తం చెల్లించాలంటూ మోసగాళ్లు పదేపదే అడిగారు. తాను మోసపోయినట్టు గుర్తించిన వెంటనే, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసారు.ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక దిశగా దర్యాప్తు ప్రారంభించారు. మొదటిగా బ్యాంక్ ట్రాన్సాక్షన్లు, యూపీఐ పేమెంట్ లింకులు, టెలిగ్రామ్ గ్రూప్ ఐపీ లాగ్స్, ఫేక్ వెబ్‌సైట్లను విశ్లేషించారు. ఈ ప్రక్రియలో అనేక లేయర్లు గుండా డబ్బు తిరిగి తిరిగి చివరికి నల్గొండ జిల్లా, నండిగూడెం కి చెందిన కొప్పెర విష్ణువర్ధన్(45) ఖాతాల్లోకి చేరినట్లు తేలింది. ముద్దాయి అయిన విష్ణువర్ధన్ బినాన్స్ యాప్ ద్వారా యూఎస్ డిటి ట్రేడింగ్ చేస్తున్న సమయం లో అతనికి వివిధ సోషల్ మీడియా యాప్ ద్వారా పరిచయమై వ్యక్తు లతో, పి టి పి ట్రాన్సాక్షన్ చేసేవారు. అతని సూచనల మేరకు అధిక కమిషన్ ఆశతో యు ఎస్ డి టి లను పంపడం ప్రారంభించాడు. మొదట సూర్యాపేట బ్రాంచ్ లో డీబీఎస్ అకౌంట్, తరువాత కోదాడ బ్రాంచ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో, ఇలా మొత్తం గా పదుల సంఖ్య లో అనేక అకౌంటు లు తెరిచి బినాన్స్ పేరు మీద సైబర్ నేరగాళ్ల నుంచి అధిక కమిషన్ కోసం ఫ్రాడ్ అమౌంట్ ని యూఎస్ డిటి రూపం లో సైబర్ నేరగాళ్లకు అందించేవారు. మొత్తం సుమారు 10 బ్యాంక్ అకౌంట్లు ద్వారా క్యాష్ డిపాజిట్లు, సిడియం ట్రాన్సాక్షన్లు, యుఎస్డిటి కొనుగోళ్లు, అమ్మకాలు జరిపారు. ఈ నేరం లో ఇప్పటికే నంద్యాల జిల్లాకి చెందిన సఫియూర్ రెహ్మాన్, సహకరించిన అబ్దుల్ రెహ్మాన్, షేక్ హుస్సైన్ వాలిని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేయగా తాజాగా మరో ఇద్దరు ముద్దాయి లని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# గంటా ఆధ్వర్యంలో మధురవాడలో అభివృద్ధి

– రూ.7.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్



**మధురవాడ, నవంబర్ 06, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని మధురవాడ జోన్-2..,7వ వార్డులో అభివృద్ధి పనులకు సుమారు.. ? 7 కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో 18అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.అభివృద్ధి కార్యక్రమాలకు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై,వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ,పిల్లా వెంకట్రావు వారితో కలిసి సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాన్ని వార్డు పరిధిలోని ఎన్.జి.ఓ.ఎస్. కాలనీలో నిర్వహించారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ..ప్రతి వార్డులోనూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.అధికారులు దృష్టి సారించి, వార్డుల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లు,సి.సి.రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, మరియు పారిశుద్ధ్య సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా 7వ వార్డు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అభివృద్ధిని ప్రజల చెంతకు తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనానికి స్థల పరిశీలన చేసిన రెవెన్యూ అధికారులు



**ఆనందపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస రెవెన్యూ సర్వేనెంబర్ 39-5 సి లో ప్రభుత్వ భూమిని మండల రెవెన్యూ అధికారి శ్రీనుబాబు ఆదేశాల మేరకు వీఆర్వో , సర్వేరు బృందం స్థల కొలతలు చేశారు. బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వేములవలస ఎఫ్ హెచ్ పాఠశాల భవనం పూర్తి శిథిలావస్థలో ఉండటం వలన నూతన భవనం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. వీఆర్వో పుష్పలత, సర్వేయిర్ అశోక్, పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, నాయకులు బంటుపల్లి గోవిందరావు, దొంతల అప్పలరాజు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో వెంకటేశ్వర మెట్ట భూముల సమస్య పరిష్కరిస్తా...

– దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ హామీ



**విశాఖపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా వున్న వెంకటేశ్వర మెట్ట దేవాదాయ భూముల సమస్యలను మూడు మాసాల్లో పరిష్కరిస్తానని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ హామీయిచ్చారు. గురువారం జీవీఎంసీ 33వ వార్డు కుమ్మరి వీధిలో జనవాహిని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విశాఖ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తిరుమల దేవి, వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరమెట్ట సర్వే నెంబర్ లు 1261/1450 దేవాదాయశాఖ బాధితులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను కలిసి సుదీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణను శాలువాతో సత్కరించారు. అనంతరం విల్లూరి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వంద సంవత్సరాలు పైగా నివాసితులుగా ఉన్న తమ దేవాదాయ ధర్మాదాయ శాఖ సమస్య పరిష్కారం కాలేదని ప్రస్తావించారని గుర్తుచేశారు. నియోజకవర్గంలో అతిపెద్ద సమస్యగా ఉన్న 22ఏ ల్యాండ్ సమస్య తో ప్రజలకు బ్యాంకు లోన్ సదుపాయం కానీ, ఇళ్లకు మరమ్మత్తులు చేసుకునే అవకాశం లేదని ఎమ్మెల్యే వంశీకృష్ణ అసెంబ్లీలో మరియు ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,దేవాదాయశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారన్నారు.విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో సుమారు 20 ఎకరాలు భూమి ఎండోమెంట్ భూములుగా చిత్రీకరించి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమ సమస్యను అసెంబ్లీలో, డిఆర్సి మీటింగ్ లో కూడా ఎమ్మెల్యే వంశి ప్రస్తావించారని అయినప్పటికీ ఈ సమస్యకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి బ్యాంకు లోన్ సదుపాయం గానీ లేదా వారి ఇళ్లను రిపేరు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని సభ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.దేవాదాయ శాఖకు 20 ఎకరాల భూమి వేరొక చోట కేటాయించినట్లయితే ఎటువంటి అభ్యంతరం లేదని ఎండోమెంట్ అధికారులు చెప్పిన సంగతి కూడా సభ దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు.ఎమ్మెల్యే వంశీ సారధ్యంలో త్వరలోనే తమ సమస్య పరిష్కారమవు తుందని ఘాడంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.తమసమస్య పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు విల్లూరి డాక్టర్ చక్రవర్తి వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి శెట్టి శ్రీను,హానర్బల్ ప్రెసిడెంట్ శరగడం మోహన్రావు,హౌస్ వెల్ఫేర్ సభ్యులు కోరుబిల్లి త్రినాధ్,ఎల్లపు గోపాలరావు, సూరిశెట్టి చిట్టి నాయుడు , సూరిశెట్టి శంకర్రావు, వేగి వెంకట అప్పారావు, పీల రవి, పెంటకోట వెంకట, చిప్పాడ అప్పారావు, తనకాల గోవింద్, కోరిబిల్లి ఆది, పీలా రవి, సింగంపల్లి మాధవి,పొట్నూరు మీనాక్షి,ఆర్ అరుణ,గంధా సత్య,యశోద,బొడ్డేటి బిందు,బాబమ్మ,కిల్లో సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిన్న శ్రీను



**ఆనందపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో నూతన వైఎస్ఆర్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, "ప్రతి మండలంలో పార్టీ కార్యాలయం ఉండటం ద్వారా పార్టీ కార్యకలాపాలు సమర్థవంతంగా సాగుతాయి. పార్టీ కార్యకర్తలు, ప్రజలు నేరుగా పార్టీతో అనుసంధానం అయ్యే వేదికగా ఇవి ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి విశ్వాసానికి అనుగుణంగా విజయనగరం జిల్లా మరియు భీమిలి నియోజకవర్గాల బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తాను. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే నా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, లెంక రాంబాబు షిణగం దాము ఎంపీటీసీలు, సర్పంచులు, రౌతు శ్రీను. మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం హైస్కూల్ లో అండర్ 17 జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను గురువారం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వెయిటేజ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. క్రీడల్లో గెలుపు, ఓటములను పట్టించుకోకూడదని, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలుగానే భావించి క్రీడా స్ఫూర్తి చాటాలని పేర్కొన్నారు. క్రీడల వల్ల జీవితంలో ఎంత పెద్ద సమస్యనైనా తట్టుకునే ధైర్యం అలవడుతుందన్నారు. ఎంతో మంది విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దిన పి.ఈ.టి. ఉమా మహేశ్వరరావు సేవలను శ్లాఘించారు. విద్యా వ్యవస్థ బలోపేతం కావాలంటే మౌలిక సౌకర్యాలతో పాటు తగినంత మంది టీచర్లు అవసరమని గుర్తించి సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 17 వేల పోస్టులను భర్తీ చేశారన్నారు. అయిదేళ్ల వైసీపీ హయంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని గంటా విమర్శించారు. వచ్చే ఏడాది జనవరిలో కొత్త డీఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నామని.. ఇకపై ప్రతి ఏటా కొత్త టీచర్ల రిక్రూట్మెంట్ ఉంటుందన్నారు. విద్యార్థులు భోజనం చేయడానికి స్కూల్లో డైనింగ్ హాల్ లేదని గతంలో హైస్కూల్ కు వచ్చినప్పుడు చెప్పడంతో స్పందించి డైనింగ్ హాల్ ఏర్పాటు చేయిస్తున్న గంటాకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కామేశ్వరరావు, ఎమ్మార్వో శ్రీనుబాబు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు వెంకటప్పడు, గంగ్రెడ్డి సోమినాయుడు, పాండ్రంగి అప్పలరాజు, లక్ష్మి, తమ్మిన అప్పలరాజు, బమ్మిడి ఉమాదేవి, రమణ, మహంతి.శివాజీ, , ఎర్ర రాజు, కోరాడ వైకుంఠం, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ఘనంగా కార్తీక నోము పూజలు



**పద్మనాభం, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం,నరసాపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మర్రిచెట్టు దగ్గర కృష్ణుడి గుడి ప్రాంగణంలో ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి నాడు ఉదయం నుంచి నోము పూజ వరకు ఉపవాసాలతో ఉండి సాయంత్రం వేళ రోలు పూజలు,పళ్ళు విసరడం, కేదారేశ్వరనకు ప్రత్యేక పూజలు చేసి నోము చెల్లించి ఊరిలో ఉన్న భక్తులుకు అన్నదాన సమారాధన కూడా ఘనంగా నిర్వహించారు.ఈ పౌర్ణమి నాడు పెద్దలు, పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా అందరూ కలిసి ఈ పండగను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు ఘనంగా జరుపుకుంటారని గ్రామ ప్రజలు అన్నారు.ఈ కార్యక్రమంలో తట్టకోటి వారి కుటుంబం,పేకేటి వారి కుటుంబం, చేరకాని వారి కుటుంబాలు అన్నీ కలిసి పాల్గొన్నారు.